తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
మంగళవారం
28 అక్టోబర్ 2025
పేజీలు : 10
Follow :

## మద్యం దుకాణాలకు
# లక్కీ డ్రా ..



**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 27 (జనం సాక్షి) :** నూతన ఎక్సైజ్ పాలసీ నిబంధనలను అనుసరిస్తూ సంగారెడ్డి జిల్లాలోని మద్యం దుకాణాల కేటాయింపును పూర్తిగా పారదర్శకంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. జిల్లాలో 2025- 2027 సంవత్సరం వరకు కొనసాగనున్న మద్యం దుకాణాల లైసెన్సుల కేటాయింపు ప్రక్రియ సోమవారం సంగారెడ్డి పట్టణంలోని జె.ఎస్.ఆర్. గార్డెన్‌లో లాటరీ పద్ధతిలో లక్కీ డ్రా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 101 మద్యం షాపుల కేటాయింపుకు గాను మొత్తం 4,432 దరఖాస్తులు అందాయి. 100 మద్యం షాపులకు సంబంధించి ఒక్కో షాపు వారీగా దరఖాస్తుదారులను ఆహ్వానించి, వారి సమక్షంలో లక్కీ డ్రా నిర్వహించారు. 100 షాపుల కేటాయింపు పూర్తయింది. ఈ కార్యక్రమం మొత్తం ఫోటో, వీడియో చిత్రీకరణతో సజావుగా జరిగినట్లు కలెక్టర్ తెలిపారు. షాపు నంబర్ 24 కు సంబంధించి తక్కువ దరఖాస్తులు అందిన నేపథ్యంలో, ఎక్సైజ్ శాఖ ఆదేశాల మేరకు రీ-నోటిఫికేషన్ ఇవ్వనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ క్రమంలో పెద్ద సంఖ్యలో దరఖాస్తుదారులు హాజరుకావడంతో టోకెన్ కలిగిన వారిని మాత్రమే లోపలికి అనుమతించారు.



ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎక్సైజ్ అధికారుల పర్యవేక్షణలో మద్యం దుకాణాల కేటాయింపు లక్కీ డ్రా ప్రశాం తంగా కొనసాగింది. కార్యక్రమంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జె. హరికిషన్, సూపరింటెండెంట్ నవీన్ చంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

**ఏడేళ్లుగా సరితను వరించిన వైన్స్ టెండర్**

వైన్స్ టెండర్లలో పోటీ తీవ్రంగా ఉన్నప్పటికీ సరిత అనే మహిళ టెండర్ వేసిన ఏడు సార్లు వైన్స్ దక్కించుకొంది. వివరాల్లోకెళ్తే సోమవారం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైన్స్ టెండర్లలో.. సంగారెడ్డి జిల్లా సదాశివపేట మున్సిపాలిటీలో 16 నెంబరు గల వైన్స్ గత ఏడేళ్లుగా ఒకే గ్రూప్ కు దక్కు





తున్నది. 2023లో సరిత అనే పేరుపై టెండర్ వేసి వైన్స్ దక్కించు కున్నారు. ఇప్పుడు కూడా అదే పేరున టెండర్ వేశారు. కాగా డ్రాలో అదే పేరున మరోసారి లక్కీగా సరిత వైన్స్‌ను దక్కించుకుంది గత ఏడు సంవత్స రాలుగా స్థానికులు కొందరు గ్రూపుగా ఏర్పడి టెండర్ వేస్తున్నారు. ఈ సారి కూడా అదే గ్రూపుకు వైన్స్ దక్కింది. పేరు కూడా సరిత అనే మహిళ పేరున రావడంపై ఆ గ్రూపు సంతోషం వ్యక్తం చేస్తున్నది.

**వైన్స్ టెండర్లలో హ్యాట్రిక్ కొట్టిన రాజేశ్వర్ గౌడ్**

జిల్లా కేంద్రమైన సంగారెడ్డికి చెందిన రాజేశ్వర్ గౌడ్ వైన్స్ టెండర్లలో హ్యాట్రిక్ సాధించారు. సంగారెడ్డి పట్టణంలోని మొత్తం 24 వైన్స్ షాపులకు మిగతా 8లో..

## 16 కేసులలో నిందితుడైన
# హుస్సేన్ రిజ్వి అరెస్ట్

- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ వనపర్తి, పెబ్బేరు, కొత్తకోట సహా ఆరు జిల్లాల్లో దొంగతనాలు
- డీసీఆర్బీ ఎస్సై తిరుపతి రెడ్డి నేతృత్వంలోని బృందానికి ఎస్పీ అభినందనలు
- హైదరాబాద్ టాస్కోర్ట్ సహాయంతో నిందితున్ని పట్టుకుని వనపర్తి పోలీసులు

**వనపర్తి బ్యూరో అక్టోబర్-27 జనంసాక్షి**

వనపర్తి జిల్లాలో పలు దొంగతన కేసుల్లో నిందితుడిగా ఉన్న సయ్యద్ కర్రర్ హుస్సేన్ రిజ్వి (40) అనే వ్యక్తి గత కొంతకాలంగా పోలీసులకు చిక్కకుండా, కోర్టులో హాజరు కాకుండా తప్పించుకుని తిరుగుతున్నాడు. దీంతో అతనిపై కోర్టు ఎన్.బీ.డబ్ల్య (నాన్ బేలబుల్ వారెంట్) జారీ చేసింది. జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఆదేశాల మేరకు వనపర్తి డీసీఆర్బీ ఎస్సై, తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో ఎన్.బీ.డబ్ల్యూ బృందం నిందితుడిని వెతకడం ప్రారంభించి వివిధ ప్రదేశాలలో గాలిం పు చర్యల అనంతరం, హైదరాబాద్ సౌత్ జోన్ టాస్క్ ఫోర్స్ సహకారంతో సయ్యద్ కర్రర్ హుస్సేన్ రిజ్వి ను పోలీసులు పట్టుకున్నారు. అతనిని జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు, వనపర్తి ముందు హాజరుపర్చగా, న్యాయస్థానం రిమాండ్ విధించింది.



**జిల్లా వ్యాప్తంగా 16 కేసుల్లో నిందితుడిగా సయ్యద్ కర్రర్ హుస్సేన్ రిజ్వి**

2018లో పెబ్బేరు పోలీస్టేషన్‌లో 6 కేసులు, వనపర్తి టౌన్ పోలీస్టేషన్‌లో 4 కేసులు, కొత్తకోట పోలీస్టేషన్‌లో 6 కేసులు, అదేవిధంగా రాజేంద్రనగర్, వికారాబాద్, కర్నూలు జిల్లాలలో కూడా దొంగతనం కేసులు నమోదు అయ్యాయి. ఇంతకు ముందు రిమాండ్ అయిన తర్వాత పారిపోయిన ఈ నిందితుడిని మళ్లీ పట్టుకోవడంలో వనపర్తి పోలీసులు విశేష నైపుణ్యం కనబరచారని ఎస్పీ అన్నారు. నిందితుడిని పట్టుకున్న డిసిఅర్భి ఎస్సై, తిరుపతి రెడ్డి, ఎన్.బీ.డబ్ల్యూ టీమ్ ను జిల్లా ఎస్పీ అభినందించారు. పోలీసుల కృషితో ఎవరూ చట్టం నుండి తప్పించుకోలేరు. న్యాయ స్థానాల గౌరవాన్ని నిలబెట్టడం మా బాధ్యతని పేర్కొన్నారు. జిల్లా పోలీస్ బృందం నిబద్ధత, చొరవతో న్యాయం సాధ్యమవుతుందని తెలిపారు.

### జిల్లాలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్
# గడువులో పూర్తి చేయాలి

**- కలెక్టర్ బి.యం. సంతోష్**



**గద్వాల నడిగడ్డ,అక్టోబర్ 27 (జనం సాక్షి)**

జిల్లాలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఖచ్చితత్వంతో,ఎలాంటి పొరపాట్లు లేకుండా నిర్ణీత గడువులో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొని పిపిటి ప్రెజెంటేషన్ ద్వారా మార్గదర్శక సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2002 ఎన్నికల జాబితాను ప్రామాణికంగా తీసుకుని 2025 ఎన్నికల జాబితాతో నియోజకవర్గాల వారీగా మ్యాపింగ్ చేయడం జరిగిందని తెలిపారు. ఓటర్ల వర్గీకరణ ప్రకారం, 2002 జాబితాలో ఉన్నవారిని ఏ,లేని వారిని బి,22-37 మధ్య వయస్సు ఉన్నవారిని సీ,18-21 మధ్య ఉన్నవారిని డి నాలుగు కేటగిరీలుగా విభజించినట్లు వివరించారు. మొదటగా కేటగిరీ 'ఎ' ఓటర్ల వివరాలను బి.ఎల్.ఓ యాప్ ద్వారా ధృవీకరించాలని, ధృవీకరణ పూర్తయిన తర్వాత వారి స్టేటస్ యాప్‌లో బ్లూ కలర్ నుండి గ్రీన్ కలర్‌కి మారుతుందని, ఇది ధృవీకరణ పూర్తయిందని మిగతా8లో



# మండల కేంద్రంలో .. విస్తృత తనిఖీలు

**పాపన్నపేట, అక్టోబర్ 27 (జనంసాక్షి):** ప్రమాదల నివారణకు డాగ్ స్క్వాడ్,బాంబ్ స్క్వాడ్ బృందాలు సోమవారం పాపన్నపేటలో పలు చోట్ల విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ప్రయాణ ప్రాంగణ ప్రాంతం,ప్రధాన చౌరస్తా,చేపల విక్రయ కేంద్రం,కిరాణా సామాగ్రి, వివిధ దుకాణాల్లో సిబ్బంది ముమ్మరంగా తనిఖీలు చేశారు. పేలుడు పదార్థాలు, మత్తు పదార్థాలను గుర్తించేందుకు, అవాంఛనీయ ఘటనలు జరగకుండా తనిఖీలు చేపట్టినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్, ఏఎస్ఐ దేవిదాస్, కానిస్టేబుళ్లు తదితరులు ఉన్నారు.

# పత్తి రైతులు దళారుల చేతుల్లో మోసపోవద్దు

**- కొనుగోలు కేంద్రాల్లోనే పత్తి విక్రయించాలి**
**- టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి**




**సదాశివపేట అక్టోబర్ 27(జనం సాక్షి)** పత్తి రైతులు దళారుల చేతుల్లో మోసపోకుండా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలంగాణ రాష్ట్ర మౌలికల సదుపాయాల సంస్థ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధి ఆత్మకూర్ శివారులోని మంజీత్ కాటన్ మిల్లులో సిసిఐ ఆధ్వర్యంలో మిగతా6లో



## సంజీవ్ ముదిరాజ్‌కు ఎమ్మెల్యే శుభాకాంక్షలు

**మహబూబ్ నగర్ టౌన్ అక్టోబర్ 27 (జనం సాక్షి) :** మహబూబ్ నగర్ డిస్ట్రిక్ట్ క్లబ్ ఎన్నికల్లో ప్రధాన కార్యదర్శిగా విజయం సాధించిన టి పిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, మహబూబ్ నగర్ ఎమ్మెల్యేయెన్నం శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. డిస్ట్రిక్ట్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన అనంతరం తొలిసారిగా ఎమ్మెల్యే కలిసిన సంజీవ్ ముదిరాజ్ ను ఎమ్మెల్యే శాలువా కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ జిల్లా క్లబ్ ను రాష్ట్రం లోనే ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని, సభ్యుల సౌకర్యార్థం జిల్లా క్లబ్ లో అన్ని సౌకర్యాలు పెంచేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన సంజీవ్ ముదిరాజ్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ కుమార్, గోనెల శ్రీనివాస్ ముదిరాజ్, పులిజాల రవికిరణ్, వేణుగోపాల్ పాల్గొన్నారు.

## పెన్షనర్ల సమస్యపై కలెక్టర్‌కు మెమోరాండం

**గద్వాల నడిగడ్డ, అక్టోబర్ 27(జనం సాక్షి)**
జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కి తెలంగాణ రాష్ట్ర గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ఆధ్వర్యంలో సోమ వారం మెమోరాండం ఇవ్వడం జరిగింది. 2024 మార్చి నుండి నేటి వరకు రిటైర్డ్ అయిన ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు, రిటైర్డ్ బెనిఫిట్స్ జిపిఎఫ్ మొదలగునవి రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ లో పెట్టిందని,గతంలో ఈ బెనిఫిట్స్ కొరకు ప్రతినెల 700 కోట్ల రూపాయలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చి నేటి వరకు అమలు చేయకపోవడం చాలా బాధాకరం అని, నిరసనగా సోమ వారం చీఫ్ సెక్రటరీ తెలంగాణకి జిల్లా కలెక్టర్ ద్వారా మెమోరాండం ఇవ్వడం జరిగిందని, నవంబర్ 5 వరకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వకుంటే ఏడవ తారీఖున హైద రాబాద్ ఇందిరాపార్క్ దగ్గర మా కుటుం బాలతో ధర్నాలో కూర్చోవడం జరుగుతు ందని జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అబ్దుల్ బాబు,శంకర ప్రభాకర్, కార్యనిర్వాహక కార్యదర్శి ఇక్బాల్ పాషా,సభ్యులు ప్రకాష్, సుభాన్,మోహన్ రావు జిల్లా కలెక్టర్ కి మెమోరాండం ఇవ్వడం జరిగిందని వారన్నారు.


## ప్రజలతో మమేకమై ప్రజా దర్బార్ నిర్వహించిన ఎస్ఐ సౌజన్య

**బెజ్జంకి,అక్టోబర్ 27,(జనం సాక్షి):** మండల కేంద్రంలో సోమవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం వారోత్సవ కార్యక్రమాలలో భాగంగా వడ్లూరు గ్రామంలో ప్రజలతో మమేకమై ఎస్సై సౌజన్య ప్రజాదర్బార్ నిర్వహించారు.ప్రజాదర్బార్ లో ఎస్సై సౌజన్య మాట్లాడుతూ ఎలాంటి సమస్యలు ఉన్న సత్వరమే పరిష్కరిస్తామని ప్రజలకు తెలియజేస్తూ,ప్రజలు సమస్యలపై పోలీస్ స్టేషన్కు నేరుగా రావాలని మీ సమస్యలను ధైర్యంగా తెలియజేయాలని అన్నారు. సైబర్ నేరాల బారిన పడితే వెంటనే 1930 సైబర్ సెల్ జాతీయ హైల్ప్ నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు.గ్రామంలో ఎవరైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించినా,ఎవరన్నా అనుమానాస్పదంగా కనిపించినా వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శంకర్రావు,వడ్లూరు గ్రామ విపిఓ జబ్బర్ లాల్,శ్రీనివాస్ హెడ్ కానిస్టేబుల్ మరియు కానిస్టేబుల్ నాంపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.



# అందరూ మెరిట్ స్కాలర్ షిప్ సాధించాలి

**- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**



**మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 27 (జనం సాక్షి)**
నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్షిప్ యన్ యమ్ యమ్ యస్ పరీక్షలకు హాజరవుతున్న శత శాతం పాఠశాలల విద్యార్థులు అందరూ మెరిట్ స్కాలర్ షిప్ సాధించాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కోరారు. నియో జకవర్గం లోని శత శాతం పాఠశాలల్లో (30 ) చదువుతున్న 8వ తరగతి విద్యార్థులకు నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్షిప్ యన్ యమ్ యమ్ యస్ టెస్ట్ కు సంబంధించిన స్టడీ మెటీరియల్ ను స్థానిక క్యాంపు కార్యాలయంలో శతశాతం వాలంటీర్స్‌కు ఆయన అందజేశారు. యన్ యమ్ యమ్ యస్ టెస్ట్ కు హాజరవుతున్న 360 మంది విద్యార్థులకు ఈ మెటీరియల్ అందజేయాలని ఆయన వాలంటీర్స్ కు సూచించారు. ఎమ్మెల్యే తన సొంత నిధులతో ఈ స్టడీ మెటీరి యల్స్ ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ యన్‌యమ్‌యమ్‌యస్ (నేషనల్ మీన్స్ మెరిట్‌స్కాలర్‌షిప్) సంబంధించి నటువంటి పరీక్ష నవంబర్ 23న జరుగుతుందని, ఈ పరీక్షకు ఎంపికైన విద్యార్థులకు నాలుగు సంవత్సరాల పాటు సంవత్సరానికి 12 వేల రూపాయల చొప్పున నాలుగు సంవత్సరాలు నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్ షిప్ (యన్‌యమ్ యమ్‌యస్) విద్యార్థులకు వస్తుందని తెలిపారు. వచ్చే నెల 9వ తేదీన 360 మంది విద్యార్థులకు స్క్రీనింగ్ పరీక్ష నిర్వహిస్తామని అందులో ప్రతిభ చూపించిన టాప్ 100 మంది విద్యార్థులకు నవంబర్ 12 నుంచి నవంబర్ 22 వరకు పది రోజుల పాటు రెసిడెన్షియల్ క్యాంప్ నిర్వహిస్తామని తెలిపారు. నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్ షిప్ (యన్ యమ్ యమ్ యస్) టెస్ట్ రాస్తున్న మన మహబూబ్ నగర్ నియోజకవర్గ విద్యార్థు లందరూ స్కాలర్ షిప్ సాధించడానికి వాలంటీర్లు, ఉపాధ్యాయులను ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సిం హ్మారెడ్డి, మహబూబ్ నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు టంకర కృష్ణయ్య యాదవ్, గోవింద్ యాదవ్, ఖాజా పాషా, బండి మల్లేష్ పాల్గొన్నారు.



## వ్యాసరచన పోటీలు

**రాజాపూర్, అక్టోబర్ 27(జనంసాక్షి) :** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ డ్రగ్స్ నిర్వహణ నివారణలో పోలీసుల



పాత్ర, విద్యార్థులు డ్రగ్స్ నుండి ఎలా దూరంగా ఉండగలరు అనే అంశంపై రాజాపూర్ పోలీసు వారు రాజాపూర్ మండల పరిధిలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఇంటర్ మొదటి సంవత్సరము, 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి వారిలో నుండి ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సై శివానందం గౌడ్, పోలీసు సిబ్బంది, కస్తూర్బా గాంధీ పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు

**రాయికోడు,అక్టోబర్ 27,(జనం సాక్షి) :** మండల పరిధిలోని కుసునూరు గ్రామంలో సోమవారం మండల పశు వైద్యాధికారి డాక్టర్ పాండియన్ ఆధ్వర్యంలో 210 పశువులకు గాలికుంటు నివారణ టీకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామాలలో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి పశువులకు ముందస్తుగా గాలికుంటు నివారణ టీకాలు అందజేయన్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది దేవదాస్ గని రైతులు తదితరులు పాల్గొన్నారు.



## యువత నిత్యం వ్యాయామం చేసుకోవాలి

**– జోగిపేట ఎస్సై పాండు**



**జోగిపేట అక్టోబర్ 27 (జనం సాక్షి)**
ఆరోగ్య సూత్రాల లో ప్రధానమైన ది జిమ్ అని జోగిపేట ఎస్సై పాండు అన్నారు . జోగిపేటలో సకల హక్కులతో నూతనంగా ఏర్పాటు చేసిన జిమ్ము ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువు గట్టు పైన ఆహ్లాదకరమైన వాతావరణంలో ఏర్పాటు చేసిన జిమ్ము వలన యువకులు ఎంతో ఆరోగ్యంగా ఉంటారని, నిత్యం దినచర్యలో వ్యాయామం ఒక భాగంగా చేసుకోవాలని ఒక గంట పాటు జిమ్ము చేస్తే రోగాల బారిన పడకుండా సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఆయన పేర్కొన్నారు. ఈ జిమ్ము ప్రారంభోత్సవంలో జిమ్ము నిర్వాహకులు అనిల్, మణి తేజ ,రియల్ ఎస్టేట్ వ్యాపారవేత్త సురోత్తం రెడ్డి, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు ప్రెస్ క్లబ్ నాయకులు ఆకుల రాంబాబు, ప్రెస్ క్లబ్ నాయకులు పి సంతోష్, డాకూరి రాజేష్ ఫా యక్ , సందీప్, శ్రీశైలం టిఆర్ఎస్ నాయకులు పింటూ, ఇమ్రాన్ ఖాన్, సిరి మాత అసోసియేషన్ యువకులు, పాల్గొన్నారు.

## వ్యాస రచన పోటీల్లో రాష్ట్రస్థాయిలో విద్యార్థి ప్రతిభ

**- అభినందించిన మండల విద్యాధికారి దశరథ్**



**సంగారెడ్డి, అక్టోబర్ 27 (జనం సాక్షి)**
సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండల పరిధిలోని తొగర్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థి యూసుఫ్ బాబా గోరక్షణ అనే అంశంపై రాష్ట్రస్థాయి లో వ్యాసరచనలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కన బరిచారు. గో సంరక్షణ అంశం గోవులను పెంచడం ద్వారా పాడిపంటలకు ఉపయోగక రమని, ఆవు పేడ ద్వారా వ్యవసాయదారునికి మందులు లేకుండా పంటలు పండించ వచ్చునని, సేంద్రియ ఎరువుల తయారు చేయుటకు ఎంతో ఉపయోగమని, ఆవు మూత్ర విసర్జన ద్వారా మానవునికి ఎంతో ఉపయోగ ఉంటుందని, పేడ ద్వారా గోబర్ గ్యాస్ తయారు చేసుకొని ఇళ్లలో దీపాలంకరణ చేసుకోవడానికి సులభతర మని, ఆవుల పాల ద్వారా మానవుని పెరుగుదలకు ఎంతో దోహద పడుతుందనే అంశాలను వ్యాసరచనలు పేర్కొనడంతో విద్యార్థికి రాష్ట్రస్థాయిలో తృతీయ బహుమతి వచ్చింది. తృతీయ బహుమతి విజేతగా నిలవడంతో మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దశరథ్, ఉపా ధ్యాయులు కిష్టయ్య , డి శ్రీనివాస , జ్యోతి, నీలవేణి, నరేందర్,ఎన్. శ్రీనివాస్, వెంకటేశం, మంజుల, రాములు, వేణుగోపాల్, విద్యార్థిని కొనియాడి అభినందించారు.

# రాష్ట్రంలో లోపించిన శాంతి భద్రతలు : బిజెపి



**వనపర్తి బ్యూరో అక్టోబర్ 27 జనంసాక్షి**
రాష్ట్రంలో శాంతి భద్రతలు లోపించాయని రాష్ట్ర బీజేపీ కౌన్సిల్ సభ్యులు మున్నూర్ రవీందర్, జిల్లా బిజెపి అధ్యక్షుడు దుప్పల్లి నారాయణలు ఆరోపించారు. సోమవారం వనపర్తి పట్టణంలోని మున్నూర్ రవీందర్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. అసమర్ధత ప్రభుత్వం కాంగ్రెస్ ప్రోత్సాహం వల్లనే కొంతమంది ఎంఐఎం గుండాలు ఉగ్రవాదుల ముసుగుల్లో హైదరాబాదు నడి ఒడ్డున దాడులకు తెగ పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిన్న కాకమున్న నిజాంబాద్ జిల్లాలో పోలీస్ కానిస్టేబుల్ పై రియాజ్ అనే దొంగ కత్తితో పొడిచి హత్య చేశాడని అది మరువకముందే ఘట్కేసర్ ప్రాంతం లో అక్రమంగా ఎంఐఎం పశువుల మాఫియా దర్జాగా వాహనాలలోపశు వులను తరలిస్తున్న విష యాన్ని అడ్డుకున్న గో రక్షకుడు ప్రశాంత్ సింగ్ అనే వ్యక్తిపై ఎంఐఎం దుండగులు కాల్పులు జరపడం ఈ ప్రభుత్వం అసమర్ధత కాదా అని ప్రశ్నించారు. విచ్చలవిడిగా పశుసంపదను కబేలా లకు తరలిస్తూ మూగజీవాలను నరికి చంపుతున్న ఎంఐఎం రౌడీ షీటర్ ముఠాలు ప్రభుత్వానికి అనుసంధానం ఉందని ఆరోపించారు. ప్రభుత్వం ప్రోత్సాహం వల్లనే ఇదంతా జరుగుతుందని ఎంఐఎం నాయకులకు భయపడి ముఖ్యమంత్రి దిక్కుబిక్కుమని ప్రభుత్వాన్ని పరిపాలిస్తున్నాడని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి హైదరాబాద్ పై ప్రత్యేక దృష్టి పెట్టి శాంతి భద్రతలను కాపాడాలని ఉగ్ర ముఠాలను ఎంఐఎం ఏజెంట్లను శాశ్వతంగా కట్టడి చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాబోయే రోజులు హైదరాబాద్ లో నివసించాలంటే ప్రజలు బిక్కుబిక్కుమని భయపడుతూ భయభ్రాంతులకు గురవుతున్నా రన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు, జిల్లా కోశాధికారి బండార్ కుమార్ స్వామి. జిల్లా మీడియా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్. పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి నల్లవోతుల అరవింద కోశాధికారి కూన శ్రీకాంత్ కడమంచి శివ చిన్న రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులు వేగంగా పరిష్కరించండి

- అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్



**వనపర్తి బ్యూరో అక్టోబర్ 27 జనంసాక్షి**
ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా వేగంగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్ అధికారు లను ఆదేశించారు. సోమవారం ఆర్డీవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యంతో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజావాణి సహా సీఎం ప్రజావాణి నుంచి వచ్చే ఫిర్యాదు లు, సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఈరోజు ప్రజావాణికి మొత్తం 56 ఫిర్యాదులు వచ్చాయి. ప్రజల ఫిర్యాదులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని అధికారులను సూచించారు. ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**మాగనూర్ అక్టోబర్ 27 (జనం సాక్షి)**
మాగనూర్ వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సోమవారం వర్కూర్, అడవి సత్యరం, కొల్పూర్, మాగనూ ర్.గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంబించారు. కార్యక్రమంలో పిఎసియస్ అధ్యక్షులు కే వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాగనూర్ మండల అధ్యక్షులు ఆనంద్ గౌడ్,తహసీల్దార్ సురేష్, ఏఓ సుదర్శన్ గౌడ్ ,మార్కెట్ డైరెక్టర్ శంకర లింగం, విండో ఉపాధ్యక్షులు విజయ గౌడ,నాయకులు శ్రీనివాస్ రెడ్డి , నరసింహ రెడ్డి , మల్లారెడ్డి, రవీందర్ , దుల్ల తిప్పయ్య,కృష్ణయ్య, ఆశప్ప ,కావలి మారెప్ప, పండుగొల్లా సాయన్న, డి గోవింద్, మొగులప్ప, నరసింహ,రాము,కోర్వేన్ మారెప్ప ,ముద్దురాములు, వెంకటేష్, డైరెక్టర్స్ సాయన్న ,లక్ష్మన్ , నర్సిరెడ్డి గ, వెంకటయ్య ,శ్రీలత , రాఘవ రెడ్డి,బాలప్ప , బీమేష్ ,సంఘ సిఇఒ గోవర్ధన్ రెడ్డి,ఆంజనేయులు, వివిధ గ్రామాల సెంటర్ ఇంచార్జి, గ్రామ రైతులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మర్రికుంట చెరువు అలుగు నీటి సమస్యపై బీజేపీ ఫిర్యాదు



**వనపర్తి బ్యూరో అక్టోబర్ 27 జనంసాక్షి**
బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ ఆధ్వర్యంలో మర్రికుంట చెరువు అలుగు నీటి వల్ల ప్రధాన రహదారి,పరిసర కాలనీలు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించాలని, బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ ఆధ్వర్యంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ ఖీమ్యా నాయక్ కి ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.
ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన వనపర్తి జిల్లా కేంద్రానికి తలమానికంగా మారబోతున్న మరి కుంట శివారులో జిల్లా కలెక్టరేట్ ఎస్పీ కార్యాలయం మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాలలు నిర్మాణమై ప్రతినిత్యం, జిల్లా ప్రజలే కాకుండా ఇతర ప్రాంతాల ప్రజలు ప్రయాణిస్తుంటారని జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎస్పీ నిత్యం జిల్లా కేంద్రంలోనికి రావడానికి ఈ రహదారిని వినియోగిస్తుంటారని ఈ మధ్యనే జిల్లా కోర్టుల సముదాయం కేంద్రీయ విద్యాలయం నిర్మాణానికి స్థలాలను ఇక్కడే ఎంపిక చేయడం జరిగిందని, వనపర్తి శాసనసభ్యులు,ఉమ్మడి జిల్లాకు చెందిన మంత్రులు వినియోగించే ఈ రహదారిని,చుట్టుపక్కల నివసించే పలు కాలనీల ప్రజలను, మర్రికుంట చెరువు అలుగునీటి నుండి రక్షించాలని చెరువు అలుగునీరు వెళ్లే ప్రాంతాన్ని టౌన్ ప్లానింగ్ ఇరిగేషన్ ఆర్ అండ్ బి సంయుక్తంగా సర్వే ద్వారా ఎంపిక చేసి సమస్యను పరిష్కరించాలని, లేనిపక్షంలో బిజెపి ఉద్యమ కార్యాచరణ రూపొందించి, పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షుడు డి నారాయణ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు,జిల్లా కోశాధికారి బండారు కుమారస్వామి, మీడియా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్, మాజీ పట్టాను ప్రధాన కార్యదర్శి రాజేంద్ర సాగర్, పట్టణ ప్రధాన కార్యదర్శి నల్లబోతుల అరవింద్, కోశాధికారి కోన శ్రీకాంత్, 9వ వార్డు నాయకులు కడమంచి శివ, చిన్న రాయుడు, తదితరులు పాల్గొన్నారు.



## 36 మద్యం దుకాణాల కేటాయింపు

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి బ్యూరో అక్టోబర్ 27 జనంసాక్షి**
జిల్లాలోని 36 మద్యం దుకాణాల కేటాయింపు (లాటరీ పద్ధతి ద్వారా) ప్రక్రియ అత్యంత పారదర్శకంగా, సజావుగా నిర్వహించి, దుకాణాలను కేటాయించినట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వెల్లడించారు. సోమవారం ఐ.డి. ఒ సి సమావేశ మందిరంలో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ లాటరీ పద్ధతి ద్వారా డ్రా తీసి దుకాణాల కేటాయింపు కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ మొత్తం 36 దుకాణాలకు గాను 757 దరఖాస్తులు రాగా, వచ్చిన దరఖాస్తులకు అత్యంత పారదర్శకంగా లక్కీ డ్రా పద్ధతిలో దుకాణాలను కేటాయించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. డ్రా అనంతరం లక్కీ డీప్ లో నెంబర్లు వచ్చిన వారు లైసెన్స్ ఫీజులో 1/6 వంతు డబ్బులు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. దీంతో మద్యం దుకాణాలకు డ్రా ప్రక్రియ పూర్తి అయిపోయినట్లు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి శ్రీనివాస్ ఇతర అధికారులు, దరఖాస్తుదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల ను పరిశీలించిన ఎంపిడిఓ



**మాగనూర్ అక్టోబర్ 27 (జనం సాక్షి):** మాగనూరు మండలంలోని వర్కుర్ గ్రామంలో సోమవారం ఎంపీడీవో శ్రీనివాస్ ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇళ్ల నిర్మాణాలను వేగం పెంచాలని సూచించారు. అనంతరం వాడ్వాట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మధ్యాహ్నం భోజనం తనిఖీ చేశారు. ఆయన వెంబడి పంచాయితీ కార్యదర్శి నర్షింహ రెడ్డి , రవిందర్, ఉపాద్యాయులు ఉన్నారు.

## 7 ఎకరాలల్లో ఆయిల్‌పామ్ సాగు

**శివ్వంపేట అక్టోబర్ 27 జనంసాక్షి:** శివంపేట మండలంలో కొత్తపేట గ్రామంలో సాయిలు , లక్ష్మణ్ లు అనే రైతులు వారియొక్క పొలం సుమారు 7 ఎకరాలలో సోమవారం ఆయిల్ పామ్ మొక్కలను నాటీ సాగు చేశారు. ఈ సందర్భంగా ఏవో లావణ్య మాట్లాడుతూ ఈ పంట సాగుకు ప్రభుత్వం సబ్సిడీ రూపంలో 200 రూపాయలు ఉన్న మొక్కలకు 20 రూపాయలకు అందజేస్తుందన్నారు. డ్రిప్ సబ్సిడీ ఎస్సీ ఎస్టీ రైతులకు 100 శాతం, జనరల్ రైతులకి 90 శాతం వరకు రాయితీ ఇస్తున్నదని ఆమె వివరించారు. ఆయిల్ పామ్ వేసుకోవడం వలన మంచి రాబడి పొంది రైతులు ఆర్థిక అభివృద్ధి చెందడానికి వీలవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో లీవ్ ఫామ్ రిసోర్సెస్ కంపెనీ టెక్నికల్ పర్సన్ అజయ్, రైతులు ఉన్నారు.



# మండలాల అభివృద్ధిలో ఎంపీడీవోల పాత్ర కీలకం : కలెక్టర్

**మెదక్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 27 (జనం సాక్షి):** పేద ప్రజలకు సత్వర న్యాయం అందించాలని, వృత్తి యందు నిబద్ధత క్రమశిక్షణ, బాధ్యతగా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవోలుగా సూచించారు. సోమవారం మెదక్ జిల్లా పరిషత్ కార్యాలయంలో మెదక్ జిల్లాకు నూతన ఎంపీడీవోలుగా ఎంపికైన 07 బాధ్యతలు స్వీకరణ. కార్యక్రమంలో కలెక్టర్ హాజరయ్యారు. వారితో సమావేశమై ముఖ్యమైన సలహాలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండలాల అభివృద్ధిలో ఎంపీడీవో లు పాత్ర కీలకంగా




ఉంటుందని, పారదర్శక పాలనే లక్ష్యంగా ముందుకు పోతూ ప్రభుత్వ ఆదేశాలు తూచా తప్పకుండా పాటిస్తూ విధులు నిర్వహించాలని సూచించారు. ఐదు మంది అపాయింట్మెంట్ ఆర్డర్స్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ చేతుల మీదుగా బాధ్యతలు స్వీకరించారు.



## రాష్ట్రీయ బాల స్వస్త ఆధ్వర్యంలో ఆరోగ్య పరీక్షలు

**గట్టు, అక్టోబర్ 27 (జనం సాక్షి)**
గట్టు మండలం ఆరగిద్ద గ్రామం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థి విద్యార్థినిలకు పుట్టుకతో వచ్చే లోపాలు వ్యాధులు, మరియు అభివృద్ధి ఆలస్యం వంటివి పిల్లలకు ముందుగా గుర్తించి ఉచితంగా రాష్ట్రీయ బాల్ స్వస్త కార్యక్రమం ఆధ్వర్యంలో చికిత్స అందిస్తారని తెలిపారు. పుట్టుక నుండి 18 సంవత్సరాల వయసు గల పిల్లలకు సమగ్ర ఆరోగ్య సంరక్షణ అందించడం దీని లక్ష్యం ప్రాథమిక పాఠశాల ఆరగిద్దలో 250 పిల్లలకు ఆరోగ్య పరీక్షలు చేశారు.ఈ కార్యక్రమం లో ఆర్.బి.ఎస్.కె నోడల్ అధికారి జయరాజు, కృష్ణవేణి, ప్రధానోపాధ్యాయులు చంద్రకాంత్ వధన్, సద్దాం హుస్సేన్, సౌభాగ్య లక్ష్మి, కృష్ణ ప్రద, బుడ్డన్న, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబంలో మెరిసిన ఆణిముత్యాలు

- సన్మానించిన పిఆర్‌టియు



**మాగనూర్ అక్టోబర్ 27 (జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన గ్రూప్ 2 పరీక్షలలో ఎంపిక అయి రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా నియామక పత్రాలు అందు కున్న మండల కేంద్రానికి చెందిన డిప్యూటీ తహసీల్దార్ పిబి.శివ, గుడెబల్లూర్ గ్రామానికి చెందిన ఏఎస్ఓ చంద్ర శేఖర్‌ను పిఆర్‌టియు నాయకులు అభినందించి ఘనం గా సన్మానించారు. నతల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్ర మంలోపి ఆర్‌టియు మాగనూరు మండల అధ్యక్షులు యన్ బలరాం,జనరల్ సెక్రటరీ, తిమ్మన్న,అసోసియేట్ అధ్యక్షులు పి శ్రీనివాస్,జిల్లా సభ్యులు సిద్రాంరెడి, కృష్ణ మండల అధ్యక్షులు దండు శేఖర్, జనరల్ సెక్రటరీ యం ఆర్ అజయ్, గౌరవ అధ్యక్షులు యన్ శివరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీరిద్దరూ మాగనూర్, గుడేబల్లుర్ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని ఉపాధ్యాయు లుగా నర్వ, మక్తల్ మండలాలో కొనసాగుతూ గ్రూప్-2 అధికారులుగా ఎంపికై ఎంతో మంది విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలిచి, పేద ప్రజలకు సేవ చేసే అదృష్టం పొందారనీ అన్నారు.

## ప్రజావాణికి 99 ఫిర్యాదులు

**మెదక్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 27 (జనం సాక్షి):**
ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ నగేష్ అధికారులకు సూచించారు. మెదక్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 99 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ నగేష్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# మున్సిపల్ కార్మికులకు న్యాయం చేయండి

-వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఆకుల వెంకటేష్



**జడ్చర్ల, అక్టోబర్ 27 (జనంసాక్షి):** జడ్చర్ల మున్సిపల్ కార్మికులకు ఈపీఎఫ్ నిధులు అందజేసి న్యాయం చేయాలని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఆకుల వెంకటేష్ కోరారు. ఈపీఎఫ్ హైదరాబాద్ కార్యాలయం ఆధ్వర్యంలో సోమవారం జడ్చర్ల మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నిధి ఆప్కానికత్ కార్యక్రమంలో పాల్గొన్న ఈపీఎఫ్ ఎన్ఫోర్స్ మెంట్ ఆఫీసర్ శ్రీనివాస్, కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ శివకు మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కార్మికుల ఏపీఎఫ్ నిధులు అందజేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆకుల వెంకటేష్ మాట్లాడుతూ 2012 నుండి 14 వరకు పనిచేస్తూ చనిపోయిన 44 మంది కార్మిక కుటుంబాలకు నేటి వరకు ఈపీఎఫ్ నుండి రావాల్సిన బెనిఫిట్స్ అందలేదని, జడ్చర్ల మున్సిపల్ కార్యాలయంలో ఉన్న కార్మికుల ఈపీఎఫ్ నిధుల సమస్యను పరిష్కరించి కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ పట్టణ కమిటీ అధ్యక్షురాలు ఇందిరమ్మ, వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణ, కోశాధికారి విద్యాసాగర్, కార్యవర్గ సభ్యులు బాలస్వామి, అరుణ, చంద్రకళ, జంగమ్మ, కళమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన పాక్స్ చైర్మన్ వెంకట్ రాంరెడ్డి



**శివ్వంపేట అక్టోబర్ 27 జనంసాక్షి:**
ప్రభుత్వం ఏర్పాటు చేసిన గోరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని శివ్వంపేట సొసైటీ చైర్మన్ చింతల వెంకట్ రాం రెడ్డి పేర్కొన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మండలంలోని పాంబండ, దొంతి, లింగోజిగూడ తాండ, భవానితాండ లలో సోమవారం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పాక్స్ చైర్మన్ చింతల వెంకట్ రాంరెడ్డి, వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, పాక్స్ సీఈఓ మధు యాదవ్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించవద్దని, కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని అమ్ముకొని, ప్రభుత్వం అందజేసే మద్దతు ధరను పొంది, ఆర్థికంగా రైతులు బలపడాలన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, సీఈఓ మధు యాదవ్, డైరెక్టర్లు అంజిరెడ్డి, పెంటా గౌడ్, నాయకులు కిషన్ నాయక్, టిఆర్ఎస్ నాయకులు చిగుళ్లపల్లి శ్రీనివాస్ గుప్తా, కుమార్ లతో పాటు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సంగమేశ్వరుడికి సకృత ఆవార్తన రుద్రాభిషేకం

**శివ్వంపేట అక్టోబర్ 27జనంసాక్షి :** శివ్వంపేట మండలం పెద్దగొట్టిముక్ల గ్రామ శివారులోని పురాతన మహిమన్వితమైన మర్రి చెట్ల నీడలో కొలువైన ఉమా సంగమేశ్వర స్వామి దేవాలయానికి కార్తీకమాసం మొదటి సోమవారాన్ని పురస్కరించుకొని జంట నగరాల తోపాటు ఉమ్మడి జిల్లా పరిధి మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆలయంలో ఉమా సమేత సంగమేశ్వరుడని దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు చండిక ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో మొదటగా గణపతి, గౌరీ పూజ జరిపిన తర్వాత మహాదేవుడికి సకృత ఆవార్తన రుద్రాభిషేకం వేద మంత్రోర్చరనాల మధ్యన వైభవంగా జరిపారు. అనంతరం వేద పండితులు పసుపు, కుంకుమ గంధం, భస్మం, పంచామృతాలు, పుష్పాలతో అభిషేకాలు జరిపి, అర్ధనారీశ్వర స్వరూపాన్ని అద్భుతం తీర్చిదిద్దారు. ఆ తదుపరి ఆలయ ప్రాంగణంలో కార్తీక మాసం సందర్భంగా కొందరు భక్తులు దీపాలు వెలిగించి, సత్య నారాయణ స్వామి వ్రతాలను ఆచరించారు. చివరగా ప్రధాన ఆలయంలో మంగళహారతి, మంత్ర పుష్పంలను పాటించి, భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ చేశారు. ఈ కార్యక్రమం ఆలయ



నిర్వాహకులు గోలీపల్లి కవిత హన్మంత్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సులోచన ధర్మారెడ్డి, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# నవంబర్ 4న సైన్స్ మేళా

**- జిల్లా యువజన, క్రీడల అధికారి మొగల్ కాసిం బేగ్**

**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 27(జనం సాక్షి)**
నవంబర్ 4న జిల్లా కేంద్రమైన సంగారెడ్డి కలెక్టరేట్ ఆడిటోరియంలో సందాలకులు, యువజన సర్వీసుల శాఖా, జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు జిల్లా యువజన ఉత్సవాలు, సైన్స్ వేల నిర్వహించడం జరుగుతుందని జిల్లా యువజన, క్రీడల అధికారి మొగల్ కాసిం బేగ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నవంబర్ 4 ఉదయం 9 గంటల నుండి సాయం త్రం ఐదు గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గలవారు (https://mybharat.gov.in/yuva regis-ter) portal ద్వారా నమోదు చేసుకోవాలని తెలిపారు. **సైన్స్ మేళా:** సైన్స్, టెక్నాలజీ (విజ్ఞానశాస్త్రం మరియు సాంకేతికత) తార్కిక ఆలోచన, సమస్య పరిస్కారం మరియు ఆవిష్కరణలను ప్రోత్సహిస్తాయి. ఇవి పర్యావరణం, వాతావరణ మార్పు, ఆరోగ్య సంక్షోభాలు వంటి ఆధునిక ప్రపంచ సవాళ్లను పరిష్కరించడానికి చాలా అవసరమని కావున అర్హత, ఆసక్తి గల యువతి యువకులు పాల్గొనేవారు. పాల్గొనే వారి వయస్సు 15 నుండి 29 సంవత్సరాల ఉండి తప్పనిసరిగా సంగారెడ్డి జిల్లా నివాసి అయి ఉండాలి. రెసిడెన్సీయల్ రుజువుగా ఆధార్ కార్డ్ జిరాక్స్ కాపీని/ వయస్సు రుజువు కోసం పదవ తరగతి మేమో లేక వయస్సు ధృవీకరణ పత్రాన్ని జతచేస్తు, 3 పాస్పోర్ట్ సైజ్ ఫోటో లు తమ దరఖాస్తులను జిల్లా యువజన క్రీడా కార్యాలయము 2వ అంతస్తు కలెక్టరేట్ కాంప్లెక్స్, సంగారెడ్డి జిల్లా పని వేళల్లో తేదీ:01.11.2025 లోపు దరఖాస్తు చేసుకోవాలి. ఇతర వివరాల కోసం 7386191141, 8431639907. 7981798957 ను సంప్రదించాలని యం. ఖాసిం బేగ్ తెలిపారు.



## వడ్ల కొనుగోళ్లను పరిశీలించిన ఏఈఓ శ్రావ్య

**చేర్యాల (జనంసాక్షి) అక్టోబర్ 27 :** చేర్యాల మండల పరిధిలోని కడవేరుగు క్లస్టర్ పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ విస్తరణ అధికారి ఏఈఓ శ్రావ్య సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 17 శాతం కంటే తక్కువ తేమ శాతం ఉండాలని రైతులకు సూచించారు. మార్కెట్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని మార్కెటింగ్ ఇంచార్జ్ లతో తగు సూచనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, సమావేశంలో హమాలి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

**- రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూస్తాం**
**- ఏఎంసీ చైర్మన్ పులి క్రిష్ణ**



**బెజ్జంకి,అక్టోబర్27,(జనం సాక్షి):** మండల కేంద్రంలో సోమవారం లక్ష్మీ కాటన్ మిల్లులో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం పులి క్రిష్ణ మాట్లాడుతూ రైతులు నాణ్య మైన పత్తిని తేమశాతం ఎనిమిది శాతం మించకుండా కొనుగోలు కేంద్రానికి తీసుకొని వచ్చి సిసిఐ ద్వారా అందిస్తున్న క్వింటాల్ పత్తి ధర 8110 రూపాయలను పొందాలని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూస్తామని,కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీనివాస రెడ్డి,డైరెక్టర్ లు పులి సంతోష్,పుల్ల పోచయ్య,మచ్చ కుమార్,బండిపల్లి రాజు,బోనాల మల్లేశం చాడ సత్తి రెడ్డి,సెక్రటరీ వెంకటయ్య,అగ్రికల్చర్ ఆఫీసర్ సంతోష్, టెంపుల్ చైర్మన్ జెల్ల ప్రభాకర్,ఐలేని శ్రీనివాస్ రెడ్డి,ఎర్రల రాజు,రంగోని రాజు,కత్తి రమేష్,సందీప్,ఐలయ్య,శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



## స్వయం ఉపాధి ద్వారా యువత వృద్ధిలోకి రావాలి

**- మాజీ జెడ్పిటిసి పబ్బా మహేశ్ గుప్తా**

**శివ్వంపేట అక్టోబర్ 27 జనంసాక్షి :** స్వయం ఉపాధి ద్వారా యువత అభివృద్ధిలోకి రావాలని మాజీ జెడ్పిటిసి పబ్బా మహేష్ గుప్తా పిలుపునిచ్చారు. శివంపేట మండలం ఉసిరికపల్లి గ్రామానికి చెందిన చాకలి యాదగిరి నూతనంగా నిర్మించిన ఐరన్( ల్యాండ్రి) దుకాణాన్నీ మాజీ జడ్పీటీసీ పబ్బా మహేశ్ గుప్తా సోమవారం ప్రారంభించారు. ఆ తర్వాత మహేష్ గుప్తా అలాగే తన సొంత నిధుల నుంచి 5 రూపాయలు వారికీ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉసిరికపల్లి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తూము కృష్ణారావ్, బి సి సెల్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ గౌడ్, గ్రామాధ్యక్షులు జనార్దన్ రెడ్డి, నర్సింహ రెడ్డి, ధర్మేందర్ రెడ్డి, శ్యామ్ సుందర్ రావ్, యూత్ ప్రెసిడెంట్ జయంత్ కుమార్, నర్సింహా రెడ్డి, చాకలి గోపాల్, కృష్ణా, శ్రీహరి, రాజు, నవీన్, నిరుడి కృష్ణా,మన్నే సత్తి,ప్రసాద్ గౌడ్, నల్ల బాల రాజు, పోతారాజ్ నరేందర్, సురేందర్, భాను వడ్ల, ప్రశాంత్ పాల్గొన్నారు.



## మహిపాల్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన రాజేశ్వర్ రావు

**బెజ్జంకి,సెప్టెంబర్ 27,(జనం సాక్షి):** మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో భారత రాష్ట్ర సమితి మండల అధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి తండ్రి పాకాల చెల్మారెడ్డి ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను కరీంనగర్ డెయిరీ చైర్మన్ చెలిమెడ రాజేశ్వర్ రావు పరామర్శించి వారి కుటుంబ సభ్యులు మనోధైర్యంగా ఉండాలని అన్నారు.పరామర్శించిన వారిలో మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి,అసిస్టెంట్ మేనేజర్ తిరుపతి రెడ్డి,మాజీ సర్పంచ్ ముక్కిస తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చేర్యాల ఎంపీడీవోగా అనభేరి ప్రణయ్



**చేర్యాల (జనంసాక్షి) అక్టోబర్ 27 :** చేర్యాల నూతన ఎంపీడీవోగా అబేరి ప్రణయ్ సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఇటీవల ఎంపీడీవోగా పనిచేసిన చిలుముల శ్రీనివాస్ ను సిద్దిపేట జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయానికి బదిలీ చేయగా ఆ స్థానంలో ప్రణయ్ ను నియమిస్తూ జిల్లా పంచాయతీ అధికారి ఉత్తర్వులు జారీ చేశారు. వారికి కార్యాలయ అధికారులు, పంచాయతీ అధికారులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బదిలీపై వెళ్లిన ఎంపీడీవో చిలుమల శ్రీనివాస్, చేర్యాల ఎంపీఓ విజయ్ కుమార్, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## 1న దళితుల ఆత్మగౌరవ ప్రదర్శన ర్యాలీ



**చేర్యాల (జనంసాక్షి) అక్టోబర్ 27 :** సుప్రీం కోర్టు చీఫ్ జస్టీస్ బి.ఆర్ గవాయ్ మీద జరిగిన దాడి నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు నవంబర్ 1 న తలపెట్టిన చలో హైదరాబాద్ దళితుల ఆత్మగౌరవ ప్రదర్శన ర్యాలీ విజయవంతం చేయాలని డివిజన్ ఇంచార్జి గడిపే బాలనర్సయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ జంగిటి యాదగిరి మాదిగ ఆధ్వర్యంలో చేర్యాల మండలం ముస్త్యాల, వీరన్నపేట, చుంచున్నకోట గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని పిలుపునిస్తూ సోమవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో చుంచనకోట అధ్యక్షులు సదుల్ల బాబు, జి.నర్సయ్య, కృష్ణ, శివ పలు గ్రామాల ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలు మధ్యవర్తిత్వం లేకుండా పోలీసులను సంప్రదించాలి

**- మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్**



**మెదక్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 27 (జనం సాక్షి):**
మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా అదనపు ఎస్పీ శ్రీ.ఎస్. మహేందర్ ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను నేరుగా అదనపు ఎస్పీకి తెలియ జేశారు. మొత్తం 4 ఫిర్యాదులను స్వీకరించి, వాటి పరిష్కారం కోసం సంబం ధిత అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేశారు. కొన్నింటిపై వెంటనే స్పందిస్తూ, సంబంధిత పోలీస్ స్టేషన్ల సీఐలు, ఎస్ఐలతో టెలిఫోన్ ద్వారా మాట్లాడి సమస్యలను పరిష్కరించేందుకు సూచ నలు ఇచ్చారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మహేందర్ మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి మధ్య వర్తిత్వం లేకుండా నేరుగా పోలీసు అధికారులను సంప్రదించాలి. ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా పరిశీలించి న్యాయం చేయడం పోలీస్ శాఖ ధ్యేయం. ప్రజల విశ్వాసం పెంపొందించడమే మా ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. అలాగే ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి, వాటిని వేగవంతంగా పరిష్కరించే ప్రయత్నం కొనసాగుతుందని తెలిపారు.

## పోలీస్ అమరవీరుల త్యాగం వెలకట్టలేనిది

**చేర్యాల సీఐ లక్కేపురం శ్రీను**

**చేర్యాల అక్టోబర్ 27 (జనంసాక్షి) :** పోలీస్ అమరవీరుల త్యాగం వెలకట్టలేనిదని చేర్యాల సీఐ లక్కేపురం శ్రీను అన్నారు. సోమవారం సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యా ర్థులతో ఫ్లాగ్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.. ప్రజల శాంతి భద్రతల విష యంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజా శ్రేయస్సే బాధ్యతగా భావించి అమరులైన పోలీస్ శాఖ అధికారులు, సిబ్బందిని గుర్తు చేసుకొని వారి త్యాగాలు మరువలేనివని తెలిపారు.





## నంగునూరు ఎంపీడీఓగా మహబూబ్ అలీ

**నంగునూరు, అక్టోబర్ 27, (జనం సాక్షి)**
నంగునూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఎం.డీ. మహబూబ్ అలీ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇంచార్జి ఎంపీడీఓగా విధులు నిర్వహించిన వేణుగోపాల్ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖకు బదిలీ అయ్యారు. సిద్దిపేట రూరల్ మండలంలో వివిధ హోదాల్లో పని చేసిన ఎం.డి.మహబూబ్ అలీని నంగునూరుకు బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో సోమవారం ఆయన నూతన బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు సమర్థవంతంగా చేరేలా కృషి చేస్తానని, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారుల సహకారంతో మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో నడిపించడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. సూపరింటెండెంట్ ప్రభాకర్ రావు, సీనియర్ అసిస్టెంట్ సయ్యద్ అహ్మద్ అలీ,సిబ్బంది నూతన ఎంపీడీఓ కు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## వనపర్తి మునిసిపాలిటీకి రూ.18.70 కోట్ల నిధులు

**- ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రత్యేక చొరవ**

**వనపర్తి బ్యూరో అక్టోబర్ 27 జనంసాక్షి**



పట్టణాభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో దినదినాభివృద్ధి చెందుతున్న వనపర్తి మునిసి పాలిటీకి తెలంగాణ రాష్ట్ర సర్కార్ మరో రూ.18 కోట్ల 70 లక్షలను మంజూరు చేసినట్లు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. యుఐడిఎఫ్ నుంచి మంజూరైన ఈ నిధుల నుంచి వనపర్తి పట్టణంలోని 33 వార్డులలో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ నిధుల మంజూరికి సహకరించిన ఇంచార్జ్ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ, జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు , వాకిటి శ్రీహరి, నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి కి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేశారు.

## నవభారత్ కంపెనీ యయాతి హైబ్రిడ్ మొక్కజొన్న సీడ్స్ రకం వారి క్షేత్ర స్థాయి ప్రదర్శన

**- నవభారత్ కంపెనీ అంటేనే రైతులకు నమ్మకం**

**కల్వకుర్తి అక్టోబర్ 27(జనం సాక్షి)**
కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఊరుకొండ మండలం ఊరుకొండ పేట జిలెళ్ళ గుండ్లకుంటపల్లి నర్సంపల్లి గ్రామం లో నవభారత్ కంపెనీ యయాతి మొక్కజొన్న హైబ్రిడ్ సీడ్స్ రకం వారు క్షేత్రస్థాయి ప్రదర్శన చేశారు. నర్సంపల్లి గ్రామానికి చెందిన గుమ్మ కొండ నిరంజన్ అనే రైతు నాలుగు ఎకరాల పొలంలో నవభారత్ కంపెనీ వారి యయాతి సీడ్ హైబ్రిడ్ మొక్కజొన్న రకం సాగు చేశాడు. మొక్కజొన్న సాగు లోనూ వచ్చే దిగుబడుల గురించి సేల్స్ ఆఫీసర్ ముత్యాల రమేష్ చుట్టుపక్కల రైతులకు తగు సూచనలు చేశారు. వారు మాట్లాడుతూ నవభారత్ కంపెనీ యయాతి హైబ్రిడ్ మొక్కజొన్న సీడ్స్ విత్తనాలతో రైతులు అధిక దిగుబడులు పొందడ మే కాకుండా కీటక నాశనాల నుండి తట్టుకొని చాలా మంచి దిగుబడులను ఇస్తుంది అని తెలిపారు. ఈ రకం విత్తనాలు వాడడం వల్ల రైతులు తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడులు పొందుతారని సూచించారు. ప్రతి ఒక్క రైతు నవభారత్ కంపెనీ యయాతి హైబ్రిడ్ మొక్కజొన్న సీడ్స్ రకం కంపెనీ విత్తనాలు వాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# పత్తి రైతులు దళారుల చేతుల్లో మోసపోవద్దు



ఏర్పాటుచేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని నిర్మల జగ్గారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ పత్తికి 8 శాతం తేమ ఉంటే క్వింటాల్ కు రూ. 8110 మద్దతు ధర వస్తుందన్నారు. తేమ శాతం 12 ఉంటే క్వింటాల్‌కు రూ. 7785 మద్దతు ధర వస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ కార్డ్ జారీ, మహిళలకు వడ్డీ లేని పావ్ రుణాలు, సన్నా వడ్లకు బోనస్, సన్న బియ్యం పంపిణీ అమలు చేస్తున్నామన్నారు. ఈ సంవత్సరం వర్షాభావ ప్రభావితం వల్ల పత్తి రైతులు నష్టాలలో ఉన్నారని, రబీ సీజన్లో రైతులు ప్రత్యామ్నాయం పంటలు వేసుకోవాలని సూచించారు. రబీ సీజన్లో రైతులు పంటలు వేసుకుంటే ప్రభుత్వం ద్వారా విత్తనాలు అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ గడీల రామ్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ సదాకుల కుమార్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చాట్ల సిద్దన్న,తాసిల్దార్ బాలరాజ్, మార్కెట్ కమిటీ అధికారి శ్రీనివాస్, మంజీరా రైతు సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు పృథ్వీరాజ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు మధుకర్ రెడ్డి, కళావతి,మాజీ పిఏసిఎస్ చైర్మన్ ఆశిరెడ్డి నాయకులు చింటూ గౌడ్, నగేష్, మంజీద్ కాటన్ మిల్ యాజమాన్యం పాల్గొన్నారు.

## అమరవీరుల సంస్మరణ దినోత్సవం.. భారీ బైక్ ర్యాలీ



**మెదక్, అక్టోబర్ 27 ( జనం సాక్షి):**
మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయం నుండి సోమవారం రాందాస్ చౌరస్తా మీదుగా వెల్కమ్ బోర్డు వరకు ప్రారంభమైన భారీ బైక్ ర్యాలీ, తిరిగి రాందాస్ చౌరస్తా వద్ద ముగిసింది. జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ ఆధ్వర్యంలో సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ మాట్లాడుతూ, మెదక్ జిల్లాలో విధి నిర్వహణలో 14 మంది పోలీసులు ప్రాణాలు అర్పించారు. అదేవిధంగా, ఈ సంవత్సరం దేశవ్యాప్తంగా సెంట్రల్, రాష్ట్ర పోలీస్ విభాగాల 191 మంది సిబ్బంది విధి నిర్వహణలో ప్రాణాలను అర్పించారు. ఈ బైక్ ర్యాలీ ద్వారా మన అమరవీరులను స్మరించుకుంటూ, వారి త్యాగం వెలకట్టలేనిదని గుర్తుచేసుకుంటు సాగింది, వారి సేవలను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ డీఎస్పీ శ్రీ ప్రసన్న కుమార్ , ఏఆర్ డీఎస్పీ శ్రీ రంగా నాయక్ , మెదక్ టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీ మహేష్ , ఎస్బీ ఇన్స్పెక్టర్ శ్రీ ఎస్. సందీప్ రెడ్డి , ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, యువత పాల్గొన్నారు.

## బోధన సమయాన్ని హరించే శిక్షణలు తగ్గించాలి



**నంగునూరు, అక్టోబర్ 27 (జనం సాక్షి)**
ఉపాధ్యాయులకు బోధనా సమయాన్ని హరించే విధంగా వివిధ విభాగాలు స్వచ్ఛంద సంస్థలు సమన్వయం లేకుండా అసంబద్ధంగా ఇస్తున్న శిక్షణలను నియంత్రించాల్సిన అవసరం ఉందని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి అభిప్రాయపడ్డారు. పీఆర్టీయూటీఎస్ రాష్ట్ర కార్యాలయంలో ఆ సంస్థ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి అదరాసుపల్లి శశిధర్ శర్మ సోమవారం శాసనమండలి సభ్యులు పింగళి శ్రీపాల్ రెడ్డి తో పాటు పీఆర్టీయూటీఎస్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పుల్గం దామోదర్ రెడ్డి సుంకరి బిక్షం గౌడ్ లను కలిసి ఉపాధ్యాయుల వివిధ సమస్యల పై ప్రాతినిధ్యం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ అసంబద్ధ విధానాలతో కూడిన శిక్షణల వల్ల ఉపాధ్యాయులు బోధనకు దూరం అవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో విద్యా ప్రమాణాలు దెబ్బతినే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పీఆర్టీయూటీఎస్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి అదరాసుపల్లి శశిధర శర్మ వివిధ సమస్యలను ఎమ్మెల్సీ దృష్టికి తీసుకువచ్చి వాటిని పరిష్కరించే విధంగా కృషి చేయాలని కోరారు. సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులను టెట్ నుంచి మినహాయించాలని చెప్పారు. డీఎస్సీ 2003 ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వ 57 మెమో ప్రకారం తక్షణం పాత పెన్షన్ ఇప్పించాలన్నారు. స్కూల్ ఫెసిలిటీ గ్రాంట్ గత సంవత్సరానికి సంబంధించి సిద్దిపేట జిల్లాలో నాలుగు నెలల బకాయిలను ఇప్పించాలని కోరారు. పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయుల మెడికల్, జీపీఎఫ్, సరెండర్ బిల్లులను తక్షణమే ఇప్పించాలని విన్నవించారు. మధ్యాహ్న భోజన కార్మికులకు వంట ధరలను పెంచి నెల నెలా క్రమం తప్పకుండా బిల్లులు, వేతనాలు చెల్లించాలని కోరారు.

## పంచాయతీ కార్యదర్శులు గ్రామములోనే నివాసం ఉండాలి

**- జాతీయ మానవ హక్కుల కమిటీ, మండల అధ్యక్షుడు సిరిగద్దె దామోదర్**



**చిన్న శంకరంపేట అక్టోబర్ 27 (జనం సాక్షి)**
1994 పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం ప్రతి గ్రామంలో పనిచేస్తున్న టువంటి పంచాయతీ కార్యదర్శులు అదే గ్రామంలో నివాసం ఉంటూ ప్రభుత్వ ఆస్తులు ఎటువంటి ఆక్రమణలకు గురి అవకుండా కాపాడాలని జాతీయ మానవ హక్కుల కమిటీ చిన్న శంకరంపేట మండల అధ్యక్షులు సిరిగద్దె దామోదర్ అన్నారు. ఏ పంచాయతీ కార్యదర్శి కూడా తను పని చేస్తున్నటువంటి గ్రామంలో ఉండకపోవడమే కాకుండా ప్రభుత్వ ఆస్తుల కి ఎటువంటి రక్షణ కూడా కల్పించడం లేదు, ప్రభుత్వ స్థలాలలో బోర్డులు పెట్టాలనీ, ప్రజల ఆస్తులను కాపాడాలని, తక్షణం పట్టణాల్లో కూడా సంబంధిత అధికార యంత్రాంగం చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ప్రజాధనం ప్రభుత్వ ఆస్తులను కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్క పౌరులపై ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రజల పన్నుల సొమ్ము జీతాలుగా తీసుకొని మౌనం వహిస్తున్న అవినీతి అధికారులను ప్రభుత్వం ఎప్పటికప్పుడు కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చిన్న శంకరంపేట మండల ప్రధాన కార్యదర్శి పుట్టి అనిల్ కుమార్, ఉపాధ్యక్షులు పుల్లగల శ్రీధర్ పాల్గొన్నారు.

# ధన - ధన్య కృషి యోజన అమలుకు సమగ్ర కార్యాచరణ



**గద్వాల నడిగడ్డ,అక్టోబర్ 27 (జనం సాక్షి)**
వ్యవసాయం, అనుబంధ రంగాల్లో రైతులు సాంకేతికతను వినియోగిస్తూ మెరుగైన ఆదా యాన్ని పొందేందుకు ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన లక్ష్యమని, జిల్లాలో పథకం విజయవంతం చేసేందుకు వ్యవసాయ అనుబంధ శాఖలు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొం దించుకోవాలని కేంద్ర మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ జిల్లా నోడల్ అధికారి పౌసుమిబసు సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన పీఎం డీడీకేవైకు జోగులాంబ గద్వాల జిల్లా ఎంపికవ డంతో సోమవారం గద్వాల కలెక్టర్ కార్యాల యంలోని కాన్ఫరెన్స్ హాల్లో పథకం అమలుకు తీసుకోవలసిన చర్యలపై జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్‌తో కలిసి సంబంధిత శాఖల అధికారుల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రైతులు వైవిధ్యమైన పంటలు సాగు చేస్తూ, సుస్థిర వ్యవసాయ పద్ధతులను అవలంబించేలా ఫలితంగా మెరుగైన ఆదాయాన్ని పొందేందుకు ఈ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఇదివరకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ, అనుబంధ రంగాలకు అమలు చేస్తున్న పలు పథకాలకు తోడు పీఎండిడికేవైను జోగులాంబ గద్వాల జిల్లా లబ్ధిదారులు 100% సద్వినియోగం చేసుకునేలా సంబంధిత శాఖల అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పీఎండిడికేవైకు దేశంలోని 100 జిల్లాలను ఎంపిక చేస్తే అందులో మన జిల్లా ఉండడం గర్వకారణం అన్నారు. ఈ పథకం ద్వారా వచ్చే ఆరు సంవత్సరాల్లో ఇక్కడి రైతులు వ్యవసాయ, అనుబంధ రంగాల్లో చెప్పుకోదగ్గ ప్రగతి సాధించేలా అవసరమైన కార్యాచరణ రూపొందిస్తున్నట్లు చెప్పారు. ప్రతి మండలం నుంచి కొంతమంది ఆదర్శ రైతులకు ఎంపిక చేసి వారు మిగతా రైతులకు స్ఫూర్తినిచ్చేలా పంటల సాగు విషయంలో ప్రోత్సాహం అందిస్తామన్నారు. ప్రధాన మంత్రి ధన ధాన్య కృషి యోజన అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకునేలా రైతు వేదికల్లో అవసరమైన శిక్షణ కార్యక్రమాలు నిర్వహి ంచేందుకు సన్నాహాలు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. పథకం అమలుకు త్వరలోనే మరో సమావేశం నిర్వహిస్తారని, అప్పటివరకు సంబంధిత శాఖల అధికారులందరూ అవసరమైన పూర్తి కార్యాచరణతో సమాయత్తం కావాలన్నారు. వ్యవసాయ, అనుబంధ రంగాల్లో జిల్లాలో ఇప్పటికే వివిధ శాఖల్లో అమలవుతున్న పథకాలపై, రుణ సదుపాయాలు, ఈ ప్రాంత మౌలిక వసతులు, తదితర విషయాలపై శాఖల వారీగా నోడల్ అధికారి పౌసుమిబసు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నోడల్ అధికారి పౌసుమిబసు ఎర్రవల్లి మండలం, కొండేరు గ్రామంలో రైతులు సాగుచేసిన కూరగాయల పంటలను పరిశీలించారు. రైతులు గ్రూపులుగా కలిసి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవచ్చని, ఉద్యానవన శాఖ నుండి అందే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే బీచుపల్లి గ్రామం వద్ద ఆయిల్ ఫామ్ నర్సరీని సందర్శించి సాగు వివరాలు, మార్కెటింగ్, తదితర విషయాలను రైతులు. సంబంధిత అధికారులను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, జిల్లా ఇన్చార్జి వ్యవసాయ అధికారి జగ్గు నాయక్, ఏడిఏ సంగీతలక్ష్మి, డిపిఓ నాగేంద్రమ్, మార్కెటింగ్ అధికారిని పుష్పమ్మ, ఉద్యానవన శాఖ అధికారి అక్బర్, పరిశ్రమల శాఖ మేనేజర్ రామలింగేశ్వర గౌడ్, ఎల్డిఎం శ్రీనివాసరావు, మత్స్యశాఖ అధికారిని షకీలాబాను, కోపరేటివ్ అధికారి శ్రీనివాసులు, ఇతర శాఖల అధికారులు, పలువురు ఆదర్శ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి : ఎస్పీ వినీత్



**నారాయణపేట జిల్లా బ్యూరో అక్టోబర్ 27(జనం సాక్షి):** ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను చట్ట ప్రకారం వెంటనే పరిష్కరించాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ పోలీసు అధికారులకు తెలిపారు.సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలో వివిధ మండలాల నుండి 05 ఫిర్యాదులు రాగా వాటిని ఎస్పీ పరిశీలించి పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదులను పెండింగ్లో ఉంచరాదని వెంటనే చట్ట ప్రకారం పరిష్కరించాలని సంబంధిత అధికారులకు స్వయంగా ఫోన్లో మాట్లాడి ఆదేశించారు. ప్రస్తుతం టెక్నాలజీ తో పాటు సైబర్ నేరాలు అధికంగా జరుగుతున్నాయని ప్రజలు వాటిపై జాగ్రత్త వహించాలని, సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని, ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

## జల్,జంగల్,జమీన్ ఉద్యమ నేత కొమురం భీమ్




**మక్తల్, అక్టోబర్ 27 (జనంసాక్షి)**
ఆదివాసులు ఆరాధ్య దైవంగా కొలవబడుతున్న పోరాట యోధుడు జల్, జంగల్, జమీన్ అనే నినాదంతో ఆదివాసుల హక్కుల కోసం నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన మన్యం, గోండు వీరుడు కొమురం భీమ్ అని తెలుగు ఉపన్యాసకులు, సామాజిక వేత్త బిజ్వార్ మహేష్ గౌడ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని జక్లేర్ న్యూ శాంతినికేతన్ పాఠశాలలో కొమరం భీమ్ 85వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మహేష్ గౌడ్ మాట్లాడుతూ కొమురం భీం తెలంగాణలోని గోండుల ఆదివాసి సమాజానికి చెందిన వీరుడని ఆయన బ్రిటిష్ పాలనతో పాటు హైదరాబాద్ నిజాం రాజ్యంలో ఆదివాసి గిరిజనులకు జరిగే అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడారని ఆదివాసుల భూములను ఆక్రమించే జమీందారులు, అరణ్యాధికారుల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ఆయుధపూర్వక పోరాటం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు అరుణ, లక్ష్మి, నర్మదా, భార్గవి తదితరులు పాల్గొన్నారు.

## పత్తి కోనుగోలు కేంద్రం ప్రారంభం

**మక్తల్, అక్టోబర్ 27 (జనంసాక్షి) :** మక్తల్ మండలంలోని గుడిగండ్ల గ్రామ శివారులోని శ్రీ లక్ష్మి దుర్గ ఆంజనేయ కాటన్ మిల్ లో స్థానిక మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు పత్తి కొనుగోలు కేంద్రాన్ని మాజీ జడ్పీటీసీ లక్ష్మ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బి గణేష్ కుమార్ ప్రారంభిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా పత్తి కొనుగోలు చేయాలని సూచించారు. ఎటువంటి ఇబ్బందులు ఉన్న పై అధికారు లకు తెలియజేయ్యాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్



డైరెక్టర్లు శ్రీనివాసు లు, రంజిత్ రెడ్డి, ఫయాజ్, షాలం, ఆంజనేయులు, మార్కెట్ శాఖ కార్యదర్శి భారతి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం ఇవ్వాలి

**- తహసీల్దార్ శ్రీనివాస్**

**కృష్ణ, అక్టోబర్ 27 (జనం సాక్షి):** విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని తహసీల్దార్ శ్రీనివాస్ఆదేశించారు.కృష్ణ మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సోమవారం తహసీల్దార్ శ్రీనివాస్ సందర్శించి భోజనాన్ని పరిశీలించారు. అన్నం వండిన తీరు బాగుంది,బియ్యం భద్రత సంతృప్తి కారంగా ఉందనీ అన్నారు. వంటశాలను పరిశీలించి, తాజాగా ఉన్న కూరగాయలు, వంట చేయడం, బియ్యం, నూనెల పరిమాణం వంటి అంశాలపై సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని సమర్థంగా సాగించేందుకు సిబ్బందికి స్పష్టమైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కిషోర్ కుమార్, షాహిని, రాఘవేంద్ర రంగారావు, అనిల్, గోపాల్, ఉపాధ్యాయులు, అర్ఐ శరణగౌడ్, ఉపాధ్యాయులు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ఫీజు' బకాయిల కోసం ఛలో కలెక్టరేట్

**కొమురవెల్లి అక్టోబర్ 27 (జనం సాక్షి)**



పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను వెంటనే కళాశాల యాజమాన్యాలకు చెల్లించాలని డిమాండ్ చేస్తూ బిఆర్ ఎస్వీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు 29న 'హలో విద్యార్థి - చలో కలెక్టరేట్' విజయవంతం చేయాలని బిఆర్ఎస్వీ సీనియర్ నాయకులు ఏర్పుల మహేష్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 22 నెలలు అయిన కూడా ఇప్పటి వరకు విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు ఇవ్వడం లేదని మండిపడ్డారు. విద్యా శాఖ బాధ్యతలను స్వయం గా చూస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టించుకోకపోవడంతో ప్రైవేటు విద్యా సంస్థలు కుప్పకూలిపోతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఉన్న కాలేజీలు బంద్ పాటిస్తామని యాజమాన్యాలు ప్రకటిస్తే నామ మాత్రంగా 600 కోట్లు విడుదల చేస్తున్నామని ప్రకటన చేశారు కానీ ఇప్పటి వరకు ఒక రూపాయి కూడా విడుదల చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు ఇవ్వకుండా విద్యార్థుల జీవితాలతో రేవంత్ రెడ్డి చెలగాటం ఆడుతున్నారని మండిపడ్డారు.



## జాతీయ ఉపాధి హామీ పథకంపై గ్రామ సభ

**ఖిల్లా ఘనపురం, అక్టోబర్ 27 (జనం సాక్షి) :** ఖిల్లా ఘనపురం మండల పరిధిలోని ఆగా రం గ్రామంలో స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం ఎన్ఆర్ఇ జి ఎస్ పనులపై కార్యదర్శి రవి కుమార్ ఆధ్వ ర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశావేశంలో స్థానిక గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం క్షయ టీబీ వ్యాధిపై అవగాహన కల్పించే ప్రత్యేక హెల్త్ క్యాంపును ఏర్పాటు చేశారు. ఈ క్యాపులో గ్రామీణ వైద్యుడు శ్రీకాంత్ తో కలిసి పాల్గొన్న మండల కాంగ్రెస్ నాయకుడు మున్నూరు జయకర్ క్షయ టీబి వ్యాధి పట్ల మాట్లాడుతూ గ్రామంలో ఎవరికైనా ఆరోగ్య సమస్యలు ఉన్న టీబీ లక్షణాలు ఉంటే ప్రజల ందరూ బీపీ షుగర్ ఇతర పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు.

## మల్దకల్ దేవస్థానంలో 29న టెంకాయల వేలంపాటలు

**మల్దకల్ అక్టోబర్ 27 (జనంసాక్షి)**
ఈనెల 29న మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా టెండర్లు వేలం నిర్వహిస్తున్నట్లు చైర్మన్ పట్వారి ప్రహల్లాద రావు, ఆలయ ఈవో సత్య చంద్రారెడ్డి తెలిపారు. వేలంపాట గంట ముందుగా రూ.5, లక్షలు డి.డిక్యాష్ డిపాజిట్ చేయవలెను, వేలంపాట పూర్తి అయిన వెంటనే హెచ్చు పాటదారుడు చెల్లించవలసిన మొత్తంలో 75% 48 గంటలలో చెల్లించవలెను, మిగతా 25% మూడు నెలలలోపు చెల్లించవలెను, లేనియాడల తమరు చెల్లించిన మొత్తమును జప్తు చేస్తూ రద్దు చేయబడును,పాట పూర్తి అయిన వెంటనే హెచ్చు పాటదారుడు 48 గంటలలో చెల్లిం చవలెను మొత్తమునకు ఒకటి మిగతా మొత్తమునకు మరొకటి ముందస్తు బ్యాంక్ చెక్కులను తప్పనిసరిగా ఇవ్వవలసి యుండును, హెచ్చు పాటదారుడు టెంకాయలు అమ్ముకొనుటకు జాతర సమయం నందు ప్రత్యక కౌంటరును తమ స్వంత ఖర్చులతో యేర్పాటు చేసుకొనవలయును టెంకాయ, ఉది బత్తిలు, కాటన్ కవర్ మెత్తం కలిపి రూ30లకే అమ్మకము చేయవలెను, టెంకాయ దుకాణం నందు పూలు ఇతర పూజ సామగ్రి యేర్పాటు చేసి అధి అధిక ధరలకు టెంకాయలు అమ్మినచో తమరు కట్టిన మొత్తమును జప్తు చేస్తూ ఇట్టి టెండరును రద్దు చేయబడును చట్టరీత్యా తీసుకొనబడును. టెంకాయల వేలం పొందిన వారు పెద్ద సైజు గ్రేడు-1 టెంకాయల మాత్రమే అమ్మవలెను, కుళ్లిన కాయలు, చిన్నకాయలు అమ్మరాదు, అమ్మినచో వారిపై చర్య తీసుకొన బడును, దేవస్థానమునకు సంబందించిన వారు కానీ దేవస్థానమునకు ఏట్టువంటి బకాయి ఉన్న వారు కానీ వేలములో పాల్గొనుటకు అనర్హులు,టెండర్ దారు యెక్క లాబా నష్టాలకు దేవస్థానము భాద్యత వహించదు. జాతరలోపూల,విద్యుత్ అలంకరణ కిరాణా సామాగ్రి సప్లై చేయుట వేలంలలో పాల్గొనుటకు పదివేల రూపాయలు డిపాజిట్ చెల్లించి వేలంపాటలుపాల్గొనాలని కోరారు.

### జిల్లాలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్

## గడువులో పూర్తి చేయాలి

సూచిస్తుందని కలెక్టర్ వివరించారు. కేటగిరీ 'ఎ' ధృవీకరణ అనంతరం, కేటగిరీ 'సి' 'డి' ఓటర్లను బి.ఎల్.ఓ యాప్ ద్వారా సంబంధిత కుటుంబాలకు లింక్ చేయాలని ఆయన సూచించారు. ఈ ప్రక్రియను ఈ.ఆర్.ఓ పర్యవేక్షణలో,బి.ఎల్.ఓ సూపర్వైజర్లు, బి.ఎల్.ఓలతో సమన్వయంతో శనివారం నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. భూ సమస్యల దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని లబ్ధిదారుల దరఖాస్తులను పూర్తిగా, స్పష్టమైన వివరాలతో సిద్ధం చేయాలని సూచించారు. భూ భారతి దరఖాస్తుల పరిష్కారంలో జిల్లా రాష్ట్రంలో టాప్-4 స్థానంలో ఉందని పేర్కొంటూ, అన్ని పెండింగ్ దరఖాస్తులను వేగంగా పూర్తి చేయాలని తెలిపారు. భూదాన్, 22(ఏ),అక్వైర్డ్ ల్యాండ్స్, సీలింగ్ ల్యాండ్స్, ఎండో మెంట్స్ ల్యాండ్స్ వంటి అన్ని కేటగిరీలకు సంబంధించిన ఫారమ్-1లో సరైన రిఫరెన్సులు,ప్రస్తుత పహాణి వివరాలు,సర్వే నంబర్లు ఖచ్చితంగా నమోదు చేసి సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. భూముల స్థితి స్పష్టంగా ఉండేలా వ్యవసాయేతర భూములు, రోడ్లు,కాలువల స్థానాలను ట్రేస్ మ్యాప్‌లో ఖచ్చితంగా చూపించాలని సూచించారు. అలాగే,జి.పి.ఓ పర్యవేక్షణలో భూమి స్వాధీనం తప్పనిసరిగా పంచనామా రూపంలో నమోదు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ,ఆర్డీఓ అలివేలు,అన్ని మండలాల తహసిల్దార్లు, బి.ఎల్.ఓ సూపర్వైజర్లు, ఎన్నికల విభాగ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సర్వ మతాల ధర్మం ఒక్కటే : ఎంపీ డీకే అరుణ

**నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 27(జనం సాక్షి):** సర్వ మతాల చెప్పే ధర్మం ఒక్కటే నని పాలమూరు ఎంపీ డి కే.అరుణ అన్నారు.సోమవారం నారాయణపేట మండలం కొల్లంపల్లి దర్గా వద్ద నిర్వ హించిన 25వ సర్వధర్మ సమ్మేళనం కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని మతాలు ఒక్కటేనని అధర్మాన్ని అన్ని పవిత్ర గ్రంథాలు బోధించాయని అన్నారు. అందరూ కలిసికట్టుగా ఉండి దేశాహితం కోసం అభివృద్ధి కోసం పాటుపడాలని కోరారు. జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్, ఎస్పీ.వినీత్ మాట్లాడుతూ జిల్లాలో ఇలాంటి గొప్ప కార్యక్రమాలు చేయడం చాలా మంచిది అన్ని మతాల సారం ఒక్కటే ప్రజలంతా భిన్నత్వంలో ఏకత్వంగా కలిసి మెలిసి జీవించాలని తెలిపారు. భారత రాజ్యాంగం ప్రకారం అందరూ సమానమేనని, ఒకరు ఎక్కువ ఒకరు తక్కువ అనే తేడా ఉండదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




# మద్యం దుకాణాలకు లక్కీడ్రా..

టెండర్లు వేశారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆధ్వర్యంలో సంగారెడ్డి జెఎస్ఆర్ గార్డెన్లో నిర్వహించిన ఎక్సైజ్ శాఖ లక్కీ లాటరీలో రాజేశ్వర్ గౌడ్‌కు షాప్ నెంబర్ 1, 3, 8 లాటరీ ద్వారా దక్కాయి. అయితే వీరంతా సిండికేట్ గా ఏర్పడి సంగారెడ్డి జిల్లాలోని అన్ని షాపులకు దాదాపు 100 వరకు దరఖాస్తులు చేసుకున్నారు. అందులో ఏకంగా మూడు షాపులు రాజేశ్వర్ గౌడ్‌కు దక్కడంతో అతను సంతోషం వ్యక్తం చేశారు.

**తాటిపల్లి వైన్స్ టెండర్ నిలిపివేత**

సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని తాటిపల్లి వైన్స్ టెండర్‌ను నిలిపివేశారు. సోమవారం నిర్వహించిన టెండర్ల ప్రక్రియలో భాగంగా రావాల్సిన దానికంటే తక్కువ దరఖాస్తులు అందడంతో సదరు వైన్స్ టెండర్ ప్రక్రియను ఎక్సైజ్ శాఖ అధికారులు నిలిపి వేశారు. తాటిపల్లికి చెందిన షాప్ నెంబర్ 24కు 20 దరఖాస్తులు రావలసి ఉండగా కేవలం19 దరఖాస్తులు మాత్రమే రావడంతో ఎక్సైజ్ శాఖ నిబంధనల ప్రకారం ఒక షాపుకు కనీసంగా 20 దరఖాస్తులు రావాలి. కానీ షాప్ నెంబర్ 24కు కేవలం 19 దరఖాస్తులు రావడంతో టెండర్ ప్రక్రియను నిలిపివేశారు. గతంలో ఈ షాపుకు 40 దరఖాస్తులు వచ్చాయి. నిలిచిపోయిన షాపుకు సంబంధించిన టెండర్ ప్రక్రియ తిరిగి రీ షెడ్యూల్ చేయడం జరుగుతుందని ఎక్సైజ్ శాఖ అధికారులు వెల్లడించారు.




**లక్కీడ్రా ద్వారా మద్యం దుకాణాల కేటాయింపు**
**- జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ నేతృత్వంలో కొనసాగిన ప్రక్రియ**

**గద్వాల నడిగడ్డ,అక్టోబర్ 27 (జనం సాక్షి)**
మద్యం దుకాణాల లైసెన్సుల జారీ కోసం సోమవారం కలెక్టర్ కార్యాల యంలోని సమావేశ మందిరంలో లాటరీ పద్ధతిలో వైన్ షాపుల కేటాయి ంపునకు లక్కీ డ్రా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ నేతృ త్వంలో కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఎలాంటి అవాంతరాలకు తావు లేకుండా సాఫీగా ఈ ప్రక్రియ కొనసాగింది.నూతన ఎక్సయిజ్ పాలసీ నియమ, నిబంధనలను అనుసరిస్తూ ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పక్కాగా ఏర్పాట్లు చేశారు. జిల్లాలోని 34 మద్యం షాపులకు గాను మొత్తం 774 దరఖాస్తులు దాఖలయ్యాయి.ఒక్కో షాపు వారీగా దాఖలైన దరఖాస్తులకు సంబంధించిన వారిని ఆహ్వానిస్తూ,వారి సమక్షంలో కలెక్టర్ లక్కీ డ్రా తీస్తూ మద్యం దుకాణాల కేటాయింపును ఖరారు చేశారు.ల క్కీ డ్రా కోసం వినియోగించిన టోకెన్ లను అందరికీ చూపిస్తూ, పారదర్శ కంగా డ్రా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో దరఖాస్తుదారులు హాజరు కావడంతో టోకెన్ కలిగి ఉన్న వారినే లోనికి అనుమతించారు. జిల్లా ఎక్సైజ్ అధికారి విజయ్ భాస్కర్ రెడ్డి, ఇతర ఎక్సైజ్ అధికారుల పర్య వేక్షణ లో మద్యం దుకాణాల కేటాయింపు లక్కీ డ్రా ప్రశాంతంగా కొనసాగింది.

**వైన్ షాపుల కేటాయింపు వివరాలు**

గద్వాల మునిసిపాలిటీ పరిధిలోని షాప్ నంబర్ షాప్ నంబర్ 1కు జి.నవీన్ కుమార్ రెడ్డి,షాప్ నంబర్ 2కు కె.చరణ్ కుమార్,షాప్ నంబర్ 3కు బి.రాధమ్మ,షాప్ నంబర్ 4 (గౌడ్ కేటగిరీ)కు శ్రీధర్ గౌడ్,షాప్ నంబర్ 5కు కురువ లక్ష్మన్న,షాప్ నంబర్ 6కు జే.జగన్ మోహన్ రెడ్డి,షాప్ నంబర్ 7 ఎస్సీ కేటగిరీ కు హెచ్.సురేష్,షాప్ నంబర్ 8కు సి.నరేష్ గౌడ్.

**అయిజ మునిసిపాలిటీ పరిధిలో..**

షాప్ నంబర్ 1 ఎస్సీ కేటగిరీ కి ఏ.తిప్పన్న,షాప్ నంబర్ 2 ఎస్సీ కేటగిరీ కి ఏ.తిప్పన్న,షాప్ నంబర్ 3 గౌడ్ కేటగిరీ కి పి.భాస్కర్ గౌడ్,షాప్ నంబర్ 4 ఓపెన్ కేటగిరీ కి పి.జయన్న గౌడ్,షాప్ నంబర్ 5 ఓపెన్ కేటగిరీ కి మంథా రేఖ, షాప్ నంబర్ 6 ఓపెన్ కేటగిరీ)కి పి.వీరన్న గౌడ్, మల్దకల్ గ్రామంలోని షాప్ నంబర్ 1 ఎస్సీ కేటగిరీకు గడ్డం విజయ్ రాజు,షాప్ నంబర్ 2 గౌడ్ కేటగిరీకు రాఘవేంద్ర గౌడ్, ధరూర్ గ్రామం,చిన చింతరేవుల గ్రామంలోని షాప్ నంబర్ 1కు.వై. పద్మావతి,అదే గ్రామంలోని షాప్ నంబర్ 2కు పాచర్ల రామ్ గౌడ్, గట్టు గ్రామంలోని షాప్ నంబర్ 1కు టీ.శ్రీధర్ రెడ్డి, బల్గేరా గ్రామంలోని షాప్ నంబర్ 1కు గొల్ల నరేందర్ రెడ్డి.కలూర్ తిమ్మన్ దొడ్డి ,నందిన్నె గ్రామంలోని షాప్ నంబర్ 1కు ఎలూరు శంకర్ రెడ్డి.అలంపూర్ మునిసిపాలిటీ షాప్ నంబర్ 1కు మేక వెంకట్ రెడ్డి.వడ్డేపల్లి మునిసిపాలిటీ పరిధిలోని షాప్ నంబర్ 1కు లగుసాని శ్రీ వరుధన్,షాప్ నంబర్ 2 ఎస్సీ కేటగిరీకు బి.మాధవ స్వామి, రాజోలి గ్రామంలోని షాప్ నంబర్ 1కు మండ్లం రామి రెడ్డి.ఉండవల్లి ,పుల్లూరు పరిధిలోని షాప్ నంబర్ 1కు ఎలూరు శంకర్ రెడ్డి,షాప్ నంబర్ 2కు దట్ల రాజా రామ మోహన రెడ్డి,షాప్ నంబర్ 3కు. ఎం. సుజాత,షాప్ నంబర్ 4కు ఏ. ఉపేందర్ యాదవ్. మానవపాడు గ్రామ పరిధిలోని షాప్ నంబర్ 1కు ఈ. చంద్రశేఖర్. షాప్ నంబర్ 2 ఎస్సీ కేటగిరీకు ఎం.మనోజ్ కుమార్ ఎర్రవల్లి గ్రామంలోని షాప్ నంబర్ 1 గౌడ్ కేటగిరీకు ఈ.మల్లికార్జున గౌడ్,అదే గ్రామంలోని షాప్ నంబర్ 2 ఓపెన్ కేటగిరీకు కురువ సుధాకర్, జింకలపల్లి గ్రామంలోని షాప్ నంబర్ 1 ఓపెన్ కేటగిరీ కు నక్క స్వామి లకు లక్కీ డ్రా ద్వారా కేటాయించారు.

**లక్కీడ్రా ద్వారా మద్యం దుకాణాల కేటాయింపు**
**కలెక్టర్ నేతృత్వంలో కొనసాగిన ప్రక్రియ**
**- భారీ పోలీసు బందోబస్తు**
**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 27(జనం సాక్షి):**
మద్యం దుకాణాల లైసెన్సుల జారీ కోసం సోమవారం మెదక్ - బోధన్ రోడ్ లోని వెంకటేశ్వర గార్డెన్ లో లాటరీ పద్ధతిలో వైన్ షాపుల కేటాయింపునకు లక్కీ డ్రా నిర్వహించారు. కలెక్టర్ రాహుల్ రాజ్ నేతృత్వంలో కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఎలాంటి అవాంతరాలకు తావులేకుండా సాఫీగా ఈ ప్రక్రియ కొనసాగింది. నూతన ఎక్సయిజ్ పాలసీ నియమ, నిబంధనలను అనుసరిస్తూ ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పక్కాగా ఏర్పాట్లు చేశారు. జిల్లాలోని 49 మద్యం షాపులకు గాను మొత్తం 1420 దరఖాస్తులు దాఖలయ్యాయి. ఒక్కో షాపు వారీగా దాఖలైన దరఖాస్తులకు సంబంధించిన వారిని ఆహ్వానిస్తూ, వారి సమక్షంలో కలెక్టర్ రాహుల్ రాజ్ లక్కీ డ్రా తీస్తూ మద్యం దుకాణాల కేటాయింపును ఖరారు చేశారు. లక్కీ డ్రా కోసం వినియోగించిన టోకెన్ లను అందరికీ చూపిస్తూ, పారదర్శకంగా డ్రా నిర్వహించారు. ఎలాంటి అనుమానాలకు ఆస్కారం లేకుండా లక్కీ డ్రా ప్రక్రియ ప్రారంభం నుండి చివరి వరకు ఫొటో, వీడియో చిత్రీకరణ జరిపించారు. పెద్ద సంఖ్యలో దరఖాస్తుదారులు హాజరు కావడంతో టోకెన్ కలిగి ఉన్న వారినే లోనికి అనుమతించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా వెంకటేశ్వర గార్డెన్ తో పాటు పరిసర ప్రాంతాల్లోనూ కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. అదనపు ఎస్పీ మహేందర్, డి.ఎస్.పి ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తును పర్యవేక్షించి, అధికారులకు పలు సూచనలు చేశారు. లక్కీ డ్రాలో అదృష్టం వరించి వైన్ షాపులు కేటాయించబడిన వారు నిబంధనలను అనుసరిస్తూ, లైసెన్స్ ఫీజు రూపేణా నిర్ణీత రుసుము చెల్లించేందుకు వీలుగా వేదిక వద్దనే అవసరమైన ఏర్పాట్లు కల్పించారు. ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి ఇతర అధికారుల పర్యవేక్షణలో మద్యం దుకాణాల కేటాయింపు లక్కీ డ్రా ప్రశాంతంగా కొనసాగింది. ఈ సందర్భంగా లాటరీ ప్రక్రియ కొనసాగించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 49 మద్యం షాపులు ఉన్నాయని మెదక్ వెంకటేశ్వర గార్డెన్లో అత్యంత పారదర్శకంగా ఫోటోగ్రఫీ వీడియోగ్రఫీ ద్వారా లక్కీ డ్రా తీయడం జరిగిందన్నారు. ఇందులో రిజర్వేషన్ ప్రాతిపదికలో భాగంగా గాను ఎస్టి -01, ఎస్సీ-06 , గౌడ కులానికి సంబంధించి-09 మొత్తం 16 షాపులు కేటాయించామన్నారు, మిగతా 33 షాపులు అన్ రిజర్వ్ కింద కేటాయించడం జరిగిందన్నారు. ఇందులో 18 షాపులకు మహిళలు లాటరీ గెలుచుకోగా, 31 షాపులకు పురుషులు దక్కించుకోవడం జరిగిందన్నారు. మద్యం టెండర్లు దక్కించుకున్న వారు డిసెంబర్ ఒకటో తేదీ నుంచి మద్యం షాపులు కేటాయించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలి





ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు ధర్నా
- ఏబీవీపీ వనపర్తి జిల్లా కన్వీనర్ అర్జున్ సాతర్ల

**మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబరు 27 (జనం సాక్షి)**
ఈ సందర్భంగా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నరేష్ తేజ మాట్లాడుతూ "విద్యారంగంలో మంచి మార్పులు తీసుకొస్తామని,అధిక నిధులు కేటాయించి విద్యారంగ అభివృద్ధి కి కృషి చేస్తామని అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ విద్యారంగంపై సవతితల్లి ప్రేమ చూపిస్తుందన్నారు. గత సంవత్సర బడ్జెట్ లో కేవలం 7% నిధులే కేటాయించిందని వాటిని కూడా పూర్తిగా విడుదల చేయలేదన్నారు. చిన్న రాష్ట్రాలైన ఈశాన్య రాష్ట్రాల్లో సైతం వాటి బడ్జెట్లో 12-13% నిధులు కేటాయిస్తుంటే మన రాష్ట్రంలో అరకొర నిధులు కేటాయించడం సిగ్గుచేటన్నారు. ఆర్భాటంగా ఏర్పాటు చేసిన కామన్ మెనూ కార్యక్రమం అటకెక్కిందని, రోజుకో చోట ఫుడ్ పాయిజన్ ప్రతి రోజూ చాలా ప్రాంతంలో జరుగుతుంది అన్నారు. స్పందించిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివా సరెడ్డి విచ్చేసి విద్యార్థుల నుండి వినతిపత్రం తీసుకోవడం జరిగింది అధికారులకు విన్నవించి సమస్యని త్వరలో పరిష్కారిస్తాం అని హామీ ఇవ్వడం జరిగింది. నగర కార్యదర్శి బాధిగె శివ ప్రసాద్, కళాశాల ఎచ్ విభాగ్ కన్వీనర్ సాయినాథ్ , కలమంచి ఇంచార్జ్ నరేష్, తరుణ్, ప్రణయ్, వేణుగోపాల్, శ్రీనాథ్, శివాని, చరణ్, తదితరులు పాల్గొన్నారు



వీపీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మహబూబ్ నగర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు.

నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఏబీవీపీ జిల్లా కన్వీనర్ సౌమ్య, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నరేష్ తేజ లు మాట్లాడుతూ వసతి గృహాలలో ఏర్పాటు చేసిన కామన్ మెనూ కార్యక్రమం అటకెక్కిందని రోజుకో చోట ఫుడ్ పాయిజన్ జరుగుతున్నాయని, ఇప్పటికైన ప్రభుత్వం విద్యా రంగ సమస్యలను పరిష్కరించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థుల నుండి వినతిపత్రం స్వీకరించి మాట్లాడుతూ సంబంధిత అధికారులకు విన్నవించి సమస్యని త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో నగర కార్యదర్శి శివప్రసాద్, విభాగ్ కన్వీనర్ సాయినాథ్ , ఇంచార్జ్ నరేష్, తరుణ్, ప్రణయ్, వేణుగోపాల్, శ్రీనాథ్, శివాని, చరణ్, మహేష్, శివకుమార్, శ్రీనాథ్, చింటూ, యశ్వంత్, యుగంధర్, ప్రహ్లాద, భాను, యశ్వంత్, కురు మూర్తి, అశోక్, రాఘవేందర్, తదితరులు పాల్గొన్నారు.



**వనపర్తి బ్యూరో అక్టోబర్ 27 జనంసాక్షి**
తెలంగాణ రాష్ట్రంలో రూ.8500 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను, తక్షణమే విడుదల చేయాలని, విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీస్తే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులను, రాష్ట్రంలో ఎక్కడ తిరగనివ్వమని, ఏబీవీపీ వనపర్తి జిల్లా కన్వీనర్ అర్జున్ సాతర్ల హెచ్చరించారు. సోమవారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) వనపర్తి జిల్లా ఆధ్వర్యంలో రాష్ట్ర శాఖ పిలుపు మేరకు వనపర్తి ఎల్ క్యాంప్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల కు రావాల్సిన 8500 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా కన్వీనర్ అర్జున్ సాతర్ల మాట్లాడుతూ, పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ మొత్తాన్ని విడుదల చేసేంత వరకు ఏబీవీపీ పోరాటాన్ని కొనసాగిస్తుందని హెచ్చరించారు. ఈ ధర్నాలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జ్ఞానేశ్వర్, శివకుమార్, కొత్తకోట నగర కార్యదర్శి పవన్, పెబ్బేర్ నగర కార్యదర్శి శివతో పాటు బంటి, నితిన్, భరత్, పరమేష్, అనిల్, రూపేష్, కుమార్, అరవింద్, సంతోష్, మోహన్, జగదీష్, జితేందర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

**రియంబర్స్ మెంట్ విడుదల చేయాలి**
**- ఏబీవీపీ జిల్లా కన్వీనర్ సౌమ్య**

**జడ్చర్ల, అక్టోబర్ 27 (జనంసాక్షి):** పెండింగ్ ఉపకార వేతనాలు, ఫీజు రియంబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ సౌమ్య డిమాండ్ చేశారు. పెండింగ్ ఉపకార వేతనాలను, ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయాలని ఏబీ

## సిద్దిపేట పట్టణ అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులకు

# మరో రూ. 141. 34 కోట్ల నిధులు మంజూరు

- గత ప్రభుత్వంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులకు మరిన్ని నిధులు కావాలని కేంద్ర ప్రభుత్వానికి ప్రతి పాదనలు..
- కొత్త కాలనీలకు, విలీన గ్రామాల ప్రజలకు తీరనున్న డ్రైనేజ్ సమస్యలు
- - మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్దిపేట,అక్టోబర్ 27 (జనం సాక్షి)**
సిద్దిపేట పట్టణ వంద ఏళ్ల పునాదిగా నిర్మించుకుంటున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులకు మరో రూ. 141.34 కోట్లు నిధులు మంజూరు అయినట్లు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు తెలిపారు.

ఈ సందర్బంగా మాట్లాడుతు సిద్దిపేట పట్టణం పరిశుభ్ర పట్టణంగా, దోమలు లేని పట్టణం గా మురికి కాలువలు లేని పట్టణంగా తీర్చి దిద్దే క్రమంలో సిద్దిపేట వందేళ్ల పునాదిగా అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణం చేపట్టం అందుకు 2015 సంవత్సరంలో శ్రీకారం చుట్టమని రూ.300 కోట్లతో గత బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే ఈ పనులు ప్రారంభం చేసి పనులు పూర్తి చేసి అందుబాటులోకి తెచ్చామన్నారు.. సిద్దిపేట పట్టణ పెరిగిన పరిధి, కొత్త కాలనీ లు ఏర్పాటు కలిసిన



గ్రామాల దృష్ట్యా గత బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ పనులకు మరిన్ని నిధులు కావాలని కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని చెప్పారు.

ఈ సందర్బంగా పట్టణాభివృద్ధి మౌలిక సదుపాయాల నిధి ద్వారా సిద్దిపేట పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ పనులకు మరో రూ. 141.34 కోట్లు నిధులు మంజూరు అయ్యాయ న్నారు. దీనితో సిద్దిపేట పట్టణం లో ఏర్పాటు అయిన కాలనీలు, విలీన గ్రామాలు, కొన్ని కాలనిల్లో మిగులు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు చేయడం జరుగుతుందన్నారు.. ఈ సందర్బంగా కొత్త కాలనీ లకు, విలీన గ్రామాల ప్రజలకు మురికి కాలువల సమస్య తీరనుందన్నారు.. త్వరితగతిన పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు.



## గొర్రెల మందపైకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు

**- 18 గొర్రెలు మృతి**

**కౌడిపల్లి అక్టోబర్ 27,(జనంసాక్షి)**
బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంతో సుమారు 18 గొర్రెలు మృతి చెందిన సంఘటన కౌడిపల్లి కొల్చారం మార్గమధ్యంలో చోటు చేసుకుంది. మెదక్ జిల్లా కొల్చారం మండల పరిధిలో లోతు వాగు సమీపాన డౌన్ లో మహబూబ్ నగర్ కు చెందిన గొర్రెల కాపర్లు మెదక్ వైపు మేపడానికి వెళ్తున్న గొర్రెలను మెదక్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు కౌడిపల్లి నుండి మెదక్ వైపు వస్తున్న మెదక్ డిపోకు చెందిన బస్ డ్రైవర్ నిర్లక్ష్యంతో కార్లను తప్పించి గొర్రెలను ఢీ కొని సుమారు 50 మీటర్ల వరకు ఈడ్చుకెల్లడం జరిగింది. ఈ ప్రమాదంలో 18 గొర్రెలు పూర్తిగా నుజ్జు నుజ్జు అయి అక్కడికక్కడే మృతి చెందాయి. ఈ ఘటనతో తనకు సుమారు రెండు లక్షల మేర నష్టం వాటిల్లినట్లు నారాయణపేట జిల్లాకు చెందిన బాధితుడు నర్సింలు తెలిపారు.

## డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం : తహసిల్దార్



**నంగునూర్ అక్టోబర్ 27 (జనం సాక్షి)**
డ్రగ్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తహసిల్దార్ మాధవి ఏపిఎం శ్రీనివాస్ అన్నారు సోమవారం మండల కేంద్రమైన నంగునూరులోని ఐకెపి కార్యాలయం ఆవరణలో నష ముక్త భారత్ అభియాన్ అవేర్నెస్ ప్రోగ్రాం లో భాగంగా స్వయం సహాయక సంఘాల సభ్యులచే ముగ్గుల పోటీలు నిర్వహించి అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదక ద్రవ్యాలపై జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలని కోరారు. పి ఎస్ ఎ చైర్మన్లు కోల రమేష్ గౌడ్ ఎల్లంకి మైపాల్ రెడ్డి, సీసీ లు శ్రీనివాస్ లింగం మల్లేశం ప్రేమలత సేనాపతి అంగన్వాడీ సూపర్వైజర్ అంగన్వాడీ టీచర్లు. ఐకెపి వివోఏలు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# నేరాలను అదుపులో సిసి కెమెరాలు ముఖ్య పాత్ర

**- తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్**

**తూప్రాన్ అక్టోబర్ 27 (జనం సాక్షి):**
నేరాలను అదుపు చేయడంలో సీసీ కెమెరాలు ప్రధాన పాత్ర పోషిస్తాయని తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ తెలిపారు .మండలంలోని వెంకటాయపల్లి గ్రామంలో సోమవారం రాత్రి సీసీ కెమెరాలు ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు. గ్రామాలలో సీసీ కెమెరాలు ఉండడం వల్ల ఇక్కడ జరిగిన సీసీ కెమెరాలు ద్వారా తెలుస్తుందని అన్నారు గ్రామాలలో ఇలాంటి సంఘటన జరిగిన వెంటనే సీసీ కెమెరాలు ద్వారా తెలుస్తుందని అన్నారు. ఇక్కడ కాని దొంగతనాలు జరిగితే వెంటనే సిసి కెమెరాలు ద్వారా తెలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ ఎస్ఐ శివానందం పుర ప్రముఖులు టిఆర్ఎస్ నాయకులు లంబ రమేష్ యాదవ్, లా గయ్య వెంకట్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. సిసి కెమెరలకు ఆర్థిక సహాయం చేసిన సూది వెంకటరెడ్డిని మరికొందరిని డి.ఎస్.పి అభినందించారు. గ్రామ అభివృద్ధికి ముందుకు రావాలని కోరారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**వెల్దండ అక్టోబర్ 27 ( జనంసాక్షి ) :** వెల్దండ మండల పరిధిలోని కొట్ర గ్రామానికి చెందిన తిరుమందాస్ బాల నర్సమ్మ అనారోగ్యానికి గురై ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందారు. దీంతో మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా మనీలా సంజీవ్ యాదవ్, కొట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు రాజు యాదవ్ సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా



మంజూరైన రూ.22,500ల చెక్ సోమవారం బాల్ నర్సమ్మ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయాంలోనే ప్రజాపాలన లో అన్ని వర్గాల ప్రజలు మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగయ్య గౌడ్, మహేష్ తదితరులున్నారు.

## ఉరేసుకొని పంచాయతీ కార్యదర్శి ఆత్మహత్య

**జడ్చర్ల, అక్టోబర్ 27 (జనంసాక్షి):** చీరతో ఉరేసుకుని పంచాయతీ కార్యదర్శి ఆత్మహత్య చేసుకున్న ఘటన జడ్చర్ల మున్సిపాలిటీలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అడ్డాకల్ మండలానికి చెందిన రాజశ్రీ (39) నారాయణపేటకు చెందిన శ్యాంసుందర్ ను వివాహం చేసుకొని జీవనం కొనసాగిస్తున్నారు. పంచాయతీ కార్యదర్శిగా మిడ్జిల్ మండలం వెలుగొమ్ముల గ్రామంలో విధులు నిర్వ హిస్తున్న రాజశ్రీ తన ఇద్దరు పిల్లలతో కలిసి జడ్చర్ల పట్టణంలోని వెంకటేశ్వర కాలనీలో అద్దె ఇంట్లో నివాసం ఉంటుంది. సోమవారం ఉదయం ఇద్దరు పిల్లలను పాఠశాలకు పంపించిన రాజశ్రీ ఇంట్లోనే చీరతో ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. సాయంత్రం పాఠశాల నుండి ఇంటికి వచ్చిన ఇద్దరు పిల్లలు తమ తల్లి తలుపు తీయక పోవడంతో ఇంటి ఓనర్ కు చెప్పారు. ఈ తరుణంలో ఆయన కిటికీలో చూడగా రాజశ్రీ అప్పటికే ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకొని చనిపోయిన విషయాన్ని ఇంటి ఓనర్ స్థానిక పోలీసులకు సమాచారం అందించడంతో ఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై మల్లేష్ ఫ్యాన్ కు వేలాడుతున్న రాజశ్రీ మృత దేహాన్ని కిందకు దించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు సిసి ఫుటేజ్ తో పాటు రాజశ్రీ ఫోన్ కాల్ డేటా ఆధారంగా దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ప్రజావాణిలో 12 ఫిర్యాదులు

**నాగర్ కర్నూల్, అక్టోబర్ 27(జనంసాక్షి):** ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని పలు ప్రాంతాల నుండి 12 మంది ఫిర్యాదు దారులు వచ్చారు. ఫిర్యాదు దారులతో జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని సంబంధిత పోలీసు అధికారులకు ఫిర్యాదుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఆదేశించారు. భూతగాదాలు-09 తగు న్యాయ గురించి -03 వచ్చాయి.



## ప్రజావాణికి 52 ఫిర్యాదులు

**గద్వాల నడిగడ్డ,అక్టోబర్ 27 (జనం సాక్షి)** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరిం చాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మినారాయణ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో సోమ వారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 52 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ట్రైని డిప్యూటీ కలెక్టర్ మనోజ్ కుమార్ రెడ్డి,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## బిసి సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రాఘవేంద్ర

**వనపర్తి బ్యూరో అక్టోబర్ 27 జనంసాక్షి** వనపర్తి జిల్లాలో బీసీల అభివృద్ధి కోసం పని చేస్తానని,వనపర్తి బీసీ సంక్షేమ సంఘం వనపర్తి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వి రాఘవేంద్ర అన్నారు.



సోమవారం ఆయన మాట్లాడుతూ ఇ టీవల హైదరాబాద్ విద్యానగర్‌లోని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య వనపర్తి జిల్లా బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ అధ్యక్షులు గా తనను నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారని, తెలిపారు. 42 శాతం బీసీల రిజర్వేషన్ అమలు కోసం పని చేస్తానని చెప్పారు. వనపర్తి జిల్లా లో ఉన్న బీసీ లను ఒక తాటిపైకి తెచ్చి ఐఖ్య పోరాటాలు చేస్తానన్నారు. బి.సి జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణ తనపై గురుతరమైన బాధ్యత పెట్టారని, అందుకు అందరి సహకారం తో ముందు కు పోతానన్నారు. వనపర్తి జిల్లాలోను బీసీలకు విద్య, వైద్యం, బీసీ కార్పొరేషన్ పదవులు బీసీ లకే ఇవ్వాలనే డిమాండ్ తో పని చేస్తానని చెప్పారు. బీసీల అభివృద్ధి కొరకు నేను ఎల్లప్పుడూ పోరాడుతానన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆర్ కృష్ణయ్య కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ బిసి రాష్ట్ర అధ్యక్షుడు నీలం వెంకటేష్ ఉమ్మడి జిల్లా మహబూబ్నగర్ మున్నూరు రాజు తదితరులు పాల్గొన్నారు.



## లక్కీ డ్రా ద్వారా మద్యం దుకాణాల కేటాయింపు

- పకడ్బందీ ఏర్పాట్లు చేసిన అధికారులు

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో,అక్టోబర్ 27(జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లాలోని 67 మద్యం దుకాణాలను లాటరీ పద్ధతిన సోమవారం ఉదయం 11 గంటలకు నాగర్ కర్నూల్ కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారిని గాయత్రి సమక్షం లో నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధ్యక్షతన మద్యం దుకాణాలకు టెండర్లు వేసిన టెండర్దారుల ఆధ్వర్యంలో మద్యం దుకాణాలకు లాటరీ పద్ధతిలో వైన్ షాపుల కేటాయిం పునకు లక్కీ డ్రా నిర్వహించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ నేతృత్వంలో కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఎలాంటి అవాంతరాలకు తావులేకుండా సాఫీగా ఈ ప్రక్రియ కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ పోలీసు శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు తప్పనిసరి

- పశు వైద్యాధికారి శ్యాంసుందర్

**వెల్దండ అక్టోబర్ 27 (జనంసాక్షి) :** వెల్దండ మండలం వెల్దండ గ్రామం మరియు కర్రెవానిపల్లి గ్రామాల లోని పశువులకు గాలికుంటు వ్యాధి రోగ నివారణ టీకాల కార్యక్రమాన్ని పర్యవేక్షించడా నికి జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ జ్ఞాన శేఖర్ క్షేత్రస్థాయిలో సందర్శించారు. దీనిలో భాగంగా రైతులతో మాట్లాడి గాలికుంటు నివారణ టీకాల ఆవశ్యకతను తెలియజేశారు. గాలికుంటు వ్యాధి పశువులకు సంక్రమించిన పుడు, పశువుల ఆరోగ్యం క్షీణించి పాల దిగుబడి తగ్గడల వలన రైతులు ఎలా నష్టపోతారో తెలియజేశారు. కావున ప్రతి రైతు ఈ టీకాల కార్యక్రమాన్ని సద్వినియోగ పరుచుకోవాలని సూచించారు. డాక్టర్ శ్యాంసుందర్,పశువైద్య సిబ్బంది నరసింహ, ఫణిందర్ రెడ్డి, శ్రీను, తిరుపతయ్య, గోపాలమిత్రలు బాలు, మొగులయ్య, సాయిబాబా, విజేందర్



రైతులు గొసుల సాయిన్న , విజయేందర్ రెడ్డి, మోహన్ రెడ్డి, తారా సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## పరమశివునికి కార్తీక దీపారాధన



**నాగర్ కర్నూల్, అక్టోబర్ 27(జనంసాక్షి):** నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీలో గల శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో కార్తీకమాసం పురస్కరించుకొని కార్తీక సోమవారం నాడు పరమశివునికి అభిషేక పూజలు, అర్చనలు కార్తీకదీపరాధన భక్తిశ్రద్ధలతో భక్తులచే నిర్వహించినట్లు రామాలయ ప్రధాన అర్చకులు కందాడై వరదరాజన్ అయ్యంగార్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ, ఈ కార్తీకమాసంలో ప్రతిరోజు విశిష్ట పూజలు సామూహిక కార్తీకదీపం ఆకాశదీపోత్సవం వేదమంత్రోచ్చా రణల మధ్య భక్తులచే నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పర్వతాలరెడ్డి, నర్సదా అరుణ, శారదమ్మ, నిర్మలమ్మ, కరుణశ్రీ, రమాదేవి, స్వామి, పాండు, పుల్లయ్య, సుజాత, రాజు, యాదమ్మ, కిశోర్, ప్రగతి, విజయ్ కుమార్ పాల్గొన్నారు.



# కొనుగోలు కేంద్రాల వద్ద జిల్లా యంత్రాంగం అప్రమత్తం

**- జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్**



**గద్వాల నడిగడ్డ,ఆగస్టు 27(జనం సాక్షి)**
జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వరి,పత్తి కొనుగోలు కేంద్రాల వద్ద జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచనల మేరకు జిల్లాల్లో ఎక్కడ పత్తి మొక్కజొన్న రైతులకు నష్టం వాటిల్లకుండా అధికారులు పూర్తిస్థాయిలో సంసిద్ధంగా ఉంటూ రైతుల నుండి పత్తి మొక్కజొన్న కొనుగోళ్ల ప్రక్రియను అత్యంత వేగవంతంగా చేపట్టాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు ఆదేశించారు. సోమవారం సాయంత్రం హైదరాబాద్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సెక్రటేరియట్ నుంచి జిల్లా కలెక్టర్లతో అకాల వర్షాల వల్ల రైతులకు ఇబ్బందులు ఎదురవ్వకుండా వరి ధాన్యం, పత్తి, మొక్కజొన్న వంటి ప్రధాన పంటల కొనుగోళ్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో కలిసి మంత్రులు వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రు లు మాట్లాడుతూ, అకాల వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలనీ, రైతులకు ఎలాంటి నష్టమూ జరగకుండా అన్ని చర్యలూ చేపట్టాలని స్పష్టం చేశారు. క్షేత్ర స్థాయిలో రైతులకు వర్షాల వల్ల ధాన్యం తడిసి నష్టం జరగకుండ కొనుగోళ్ల ప్రక్రి యను వేగవంతం చేయాలనీ, ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాఫీగా కొనుగోళ్లు జరగేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులతో మాట్లాడుతూ, వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి సేకరించే ధాన్యం వర్షంలో తడవకుండా ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. వచ్చే రెండు రోజులు తుఫాన్ కారణంగా వర్షం తీవ్రత ఎక్కువగా ఉంటుందని, అధికారులు రైతులకు నష్టం వాటిల్లకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. వర్షంలో ధాన్యం తడవకుండా రైతులకు అప్రమత్తం చేయాలని, కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. పత్తి కొనుగోలు కేంద్రాలు ఇప్పటికే ప్రారంభించడం జరిగిందని,మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలని మార్క్ ఫెడ్ అధికారిని ఆదేశించారు. అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు,జిల్లా పౌరసరఫరాల అధికారి స్వామి కుమార్,డిఎం సివిల్ సప్లై విమల,జిల్లా కో-ఆపరేటివ్ అధికారి శ్రీనివాస్,జిల్లా మార్కెటింగ్ అధికారి పుష్పమ్మ, మార్క్ ఫీడ్ అధికారి చంద్రమౌళి పాల్గొన్నారు.

# న్యాయవాదుల రక్షణ చట్టం అమలు చేయాలి

**- న్యాయశాఖ కార్యదర్శిని కలిసిన ఫెడరేషన్ ఆఫ్ వార్ అసోసియేషన్**
**- పలు డిమాండ్లతో వినతి పత్రం అందజేశాం : రాష్ట్ర అధ్యక్షుడు అనంతరెడ్డి**



**మహబూబ్ నగర్ బ్యూరో ఆక్టోబర్ 27 (జనం సాక్షి) :** రాష్ట్రంలో న్యాయవాదుల సంక్షేమం కోసం వారి ఆరోగ్యం కోసం మరిన్ని నిధులు కేటాయించాలా చర్యలు తీసుకోవాలని ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు అనంతరెడ్డి కోరారు. ఈ మేరకు సోమవారం ప్రధాన కార్యదర్శి అమరేందర్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ బసవరాజ్ పార్టీ, కార్యవర్గంతో కలిసి ఆయన రాష్ట్ర ప్రభుత్వ న్యాయ శాఖ కార్యదర్శి పాపి రెడ్డిని హైదరాబాద్లో కలిశారు ఈ సందర్భంగా న్యాయవాదులకు సంబం ధించి పరిష్కరించాల్సిన పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని వారు ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు అనంతరెడ్డి డిమాండ్లను తెలియజేస్తూ న్యాయవాదుల ఆరోగ్య సంక్షేమం కోసం అదనంగా వంద కోట్ల రూపాయలను విడుదల చేయాలని కోరారు. అలాగే దేశ రాష్ట్ర వ్యాప్తంగా న్యావాదులపై జరుగుతున్నటువంటి దాడులను దృష్టిలో ఉంచుకొని న్యాయవాదుల రక్షణ చట్టాన్ని వెంటనే అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. జూనియర్ నివాదులకు స్టైఫండ్ నూతన నూటరీల నియామకం వంటి విషయాలతో పాటు స్టేషన్ బెయిల్ రద్దు వంటి అంశాలను పరిగణలోకి తీసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వెంటనే అమలు జరిగేలా చూడాలని ఆయన కోరారు. రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదుల సంక్షేమంపై ప్రభుత్వం మరింత చొరవ చూపాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ మేరకు వినతిపత్రంపై న్యాయశాఖ కార్యదర్శి సానుకూలంగా స్పందించారని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళతానని తెలియజేసినట్లు అనంతరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు ఉన్నారు.

# మహబూబ్‌నగర్ ప్రభుత్వ వైద్య కళాశాలలో యాంటీ ర్యాగింగ్ అవగాహన సదసు

**జిల్లా ఎస్పీ డి. జానకి**



**మహబూబ్ నగర్ టౌన్ ఆక్టోబర్ 27 (జనం సాక్షి)**
మహబూబ్ నగర్ ప్రభుత్వ వైద్య కళాశాల నందు సోమవారం జిల్లా పోలీసు సూపరింటెం డెంట్ డి. జానకి, ఆధ్వర్యంలో యాంటీ ర్యాగింగ్ అవగా హన సదసును నిర్వహించారు. సదసులో సీని యర్ వైద్య విద్యార్థులను ఉద్దేశించి ఎస్పీ మాట్లా డుతూ గత సంవత్సరం మీరు జూనియర్లుగా ఉన్నవారే కదా. ఇప్పుడు సీనియర్స్ అయినంత మాత్రాన కొత్తగా వచ్చిన విద్యార్థులను ర్యాగింగ్ చేయడం అనేది ఎంతవరకు సమంజసం? ర్యాగింగ్ ఒక సరదా కాదు అది నేరం అలాంటి చర్యలతో మీ కెరీర్, భవిష్యత్తు రెండూ ప్రమాదంలో పడతాయి. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి మీ చదువుకు సహకరిస్తారు, వారిని గర్వపడేలా ప్రవర్తించండి, చెడ్డపేరు తెచ్చుకోకండి అని అన్నారు. ఎస్పీ విద్యార్థుల్లో పరస్పర గౌరవం, మానవతా దృక్పథం, స్నేహపూర్వక వాతావరణం కలగాలని పిలుపునిచ్చారు. ర్యాగింగ్ బాధితుల గోప్యత పూర్తిగా రక్షించబడుతుంది, ఎటువంటి భయం అవసరం లేదని చెప్పారు. ర్యాగింగ్ చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవు, అటువంటి నేరాలు భవిష్యత్తు ఉద్యోగ అవకాశాలను కూడా దెబ్బతీస్తాయని వివరించారు. పోలీసులు, కళాశాల యాజమాన్యం ఎల్లప్పుడూ విద్యార్థుల రక్షణలో ఉంటారని, ఎవరైనా ఇబ్బందులు ఎదుర్కొంటే వెంటనే సహా యం అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్ర మంలో మహబూబ్‌నగర్ మెడికల్ కాలేజీ ప్రిన్సి పల్, అధ్యాపకులు, యాంటీ ర్యాగింగ్ కమిటీ సభ్యులు, పోలీసులు, సీనియర్, జూనియర్ విద్యార్థులు పాల్గొన్నారు.



## రోడ్డు మరమ్మతులు చేపట్టండి

**- కలెక్టర్‌కు రైతు సంఘం వినతి**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 27(జనం సాక్షి):**
నారాయణపేట మండలం జాజాపూర్ నుంచి అప్పక్ పల్లె వరకు రోడ్డు మరమ్మతులు చేపట్టాలని రైతు సంఘం నాయకులు మన్నే లక్ష్మీకాంత్, కాట్రే రాములు సొమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో దరఖాస్తు ఇచ్చి కోరారు. నారాయణపేట నుండి అప్పకిపల్లి పోయే జాతీయ రహదారి జాజపురం గ్రామం వచ్చే దారి పోయే దారి దగ్గర స్పీడ్ బ్రేకర్స్ వెయ్యాలని కోరారు. రోడ్డు అధ్వాన్నంగా ఉండడంతో ప్రతిరోజు ఎన్నో వందల వాహనాలు టూ వీలర్స్ ఫోర్ వీలర్స్ ఆర్టీసీ బస్సులు టిప్పర్లు అతి భయంకరంగా వేగంగా వెళుతున్నాయని తెలిపారు. దాంతో అక్కడున్న పాద చారులకు చాలా ఇబ్బంది కలుగుతున్నదాని పేర్కొన్నారు. తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రజల ప్రాణాలు దృష్టిలో ఉంచుకొని స్పీడ్ బ్రేకర్స్ వెయ్యాలని రోడ్డు మరమ్మతు చేపట్టాలని కోరారు.

## కపాస్ కిసాన్ స్లాట్ బుక్ నిబంధనాలు సడలించాలి : బికేఎస్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 27 (జనం సాక్షి):**
జిల్లాలోని పలు రైతులు కాపాస్ కిసాన్ స్లేబులు దొరకక రైతులు ఇబ్బంది పడుతున్నారనీ ఈ విధానంలో రైతులకు సడలింపు ఇవ్వాలని బికేఎస్ నాయకులు వెంకోబ,అనంతరెడ్డి ఒకప్రకటనలో అధికారులకు విజ్ఞప్తి చేశారు. రైతులకు పత్తి అమ్ముకోవడానికి అవకాశం ఇవ్వాలనీ అందుకు సడలింపు ఇవ్వాలని కోరారు. వర్షం వస్తే రైతుల పరిస్థితి ఏ విధంగా ఉంటాదో ప్రభుత్వమే దీనికి బాధ్యత వహించాలనీ హెచ్చగించారు.

## ప్రజావాణిలో 16 ఫిర్యాదులు స్వీకరణ



**గద్వాల నడిగడ్డ,అక్టోబర్ 27(జనం సాక్షి)**
ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి 16 మంది పిర్యాదుదారులు వివిధ సమస్యలపై నేరుగా లిజిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావుకి ఫిర్యాదులు అందించారు. బాధితులు అందజేసిన ప్రతి ఫిర్యాదుపై జిల్లా ఎస్పీ స్పందించి స్వయంగా ఫిర్యాదును పరిశీలించి సంబంధిత పోలీస్టేషన్ అధికారులకు తక్షణమే సదరు ఫిర్యాదులపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశాలు జారీ చేశారు. అలగే అక్కడే ఉన్న డి.ఎస్పీ వై మొగిలయ్య, ఆలంపూర్, గద్వాల సర్కిల్ అధికారులకు ఆయ పరిదిలో నీ ఫిర్యాదుల పై ఎలాంటి చర్యలు తీసుకున్నారో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారులకు న్యాయం జరుగుతుందనే బరోసాను కలిగించే విధంగా జిల్లా ఎస్పీ చర్యలు తీసుకోవడంపై వచ్చిన ఫిర్యాదుదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. సోమవారము ప్రజావాణిలో మొత్తం 16 ఫిర్యాదులు రావడం జరిగిందనీ ఎస్పీ తెలిపారు. భూ వివాదాలకు సంబందించి 4,కుటుంబ తగాదాలకు సంబందించి 1,గొడవలకు సంబంధించి 9,ఇతర అంశాలకు సంబంధించి 2 పిర్యాదులు వచ్చాయనీ జిల్లా ఎస్. పి. శ్రీనివాసరావు తెలిపారు.

## గృహ ప్రవేశంలో హాజరైన సీనియర్ జర్నలిస్ట్

**మల్దకల్ అక్టోబర్ 27 (జనంసాక్షి)** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని మల్దకల్ మండలం పాల్వాయి వెటర్నరీ హాస్పిటల్ పనిచేస్తున్నడాక్టర్ ఉష వెంకట్ రాజునూతన గృహప్రవేశం సోమవారం గద్వాల జిల్లా కేంద్రంలోని రిలయన్స్ మార్ట్ వెనుక భాగంలో ఉన్న అపార్ట్మెంట్లో నూతన గృహప్రవేశం జరిగింది. ఈ గృహ ప్రవేశంలో సీనియర్ జర్నలిస్టు శ్రీనివాస్ తో పాటు వెటర్నరీ రిటైర్డ్ ఉద్యోగి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.





## పోలీస్ అమరవీరుల త్యాగం వెలకట్టలేనివి

- అదనపు ఎస్పీ మహేందర్

**మెదక్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 27 ( జనం సాక్షి ):** పోలీస్ అమరవీరుల త్యాగం వెలకట్టలేనివని, వారి సేవలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ పేర్కొన్నారు. ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా ఫ్లాగ్ డే వారోత్సవాల భాగంగా, అల్లాదుర్గ్ సర్కిల్ పరిధిలోని రేగోడు పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో పోచారం గ్రామానికి చెందిన అమరవీరుడు హెడ్ కానిస్టేబుల్ రాములు ఫోటోకు నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా మాట్లాడి వారి ఆరోగ్యం, జీవన పరిస్థితులను తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, పోలీసులు ఎల్లప్పుడూ అమరవీరుల కుటుంబాలకు అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. ఇక కార్యక్రమం అనంతరం, సిందోల్ గ్రామంలో సీసీ కెమెరాలను అదనపు ఎస్పీ మహేందర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ప్రసన్నకుమార్, సీఐ రేణుక, ఎస్సై పోచయ్య పాల్గొన్నారు. అలాగే, పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను గుర్తించి యజమానికి తిరిగి అందజేసిన అదనపు ఎస్పీ మహేందర్ ప్రజా సేవా ధృక్పథానికి నిదర్శనంగా నిలిచారు. సీఐ రేణుక మాట్లాడుతూ పోలీసులు ప్రజల రక్షణ కోసం ఎల్లప్పుడూ ముందుంటారు. అమరవీరుల దినం సందర్భంగా వారి త్యాగాలను స్మరించుకోవడం మా విధి అని తెలిపారు. డీఎస్పీ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ వీధి భద్రతా నిర్వహణలో, ప్రజా రక్షణలో ప్రాణాలు అర్పించిన అమరవీరులు మా గర్వకారణం అని పేర్కొన్నారు.

అదనపు ఎస్పీ మహేందర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు పోచయ్య, ప్రవీణ్ రెడ్డి, శంకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీధర్ గుప్తా, మండల ప్రజా ప్రతినిధులు మన్నే భాస్కర్, గున్న సంగమేశ్వర్, చోటు మియా, అలాగే పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## న్యాల్ కల్ ఎంపీడీఓగా షాగుప్తా



**న్యాల్ కల్, అక్టోబర్ 27, (జనం సాక్షి) :** న్యాల్ కల్ మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి (ఎంపీటీఓ)గా షాగుప్త విధుల్లో చేరారు. జెడ్పి సీఈఓ జానకి రెడ్డి ఉత్తర్వుల మేరకు సోమవారం విధుల్లో చేరారు. గ్రూప్ వన్ పరీక్షలో ప్రతిభను చాటి తాజాగా తొలిసారి నేరుగా ఎంపీడీఓగా బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు ఇన్చార్జి ఎంపీడీఓ గా విధులు నిర్వహించిన సౌజన్య.. ఎంపీఓగా తిరిగి బాధ్యతలను కొనసాగించనున్నారు. ఈ మేరకు తాజాగా ఎంపీడీఓ బాధితుల స్వీకరించిన షాగుప్తా జిల్లా పరిషత్ కార్యాలయంలో జెడ్పీ సీఈఓ జానకి రెడ్డినకు కలిశారు. అనంతరం.. స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది మోహిద్, వీరన్న, ధనరాజ్, రమాకాంత్, రవి, వాణి, రేణుక, తదితరులు పాల్గొన్నారు.

## తూప్రాన్ ఎంపీడీఓగా శ్రీమతి టి.శాలికా బాధ్యతలు

**తూప్రాన్, అక్టోబర్, 27 (జనం సాక్షి):** తూప్రాన్ మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా శ్రీమతి టి. శాలికా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు తూప్రాన్ ఎంపిడివో గా పని చేసిన సతీష్ నుండి గ్రూప్-1 నియామకము ద్వారా ఎంపిడిఓగా నియమితులైన శ్రీమతి శాలికా టేలు గారు ఎంపీడీఓ తూప్రాన్ పదవిలో బాధ్యతలు స్వీకరించారు. ఇక తూప్రాన్ మండలం అభివృద్ధి దిశగా ప్రభుత్వ పథకాలు అమలు కు శ్రీకారం చుట్టనున్నారు.



## బాధితు కుటుంబ సభ్యులను పరిమర్శించిన మాజీ ఎమ్మెల్యే

- తల్లి కూతురు బస్సు అగ్ని ప్రమాదంలో మరణం బాధాకరం:

మాజీ ఎమ్మెల్యే ఎం పద్మా దేవేందర్ రెడ్డి

**మెదక్, అక్టోబర్ 27 (జనం సాక్షి):** మెదక్ మండలం శివ్వాయిపల్లి గ్రామానికి చెందిన మంగ సంధ్యారాణి, కూతురు చందన కర్నూల్ సమీపంలో జరిగిన బస్సు అగ్ని ప్రమాదంలో మృతి చెందారు. సోమవారం శివ్వాయిపల్లి గ్రామానికి బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే ఏం.పద్మ దేవేందర్ రెడ్డి చేరుకొని సంధ్యారాణి, చందన మృత దేహాలకు పూలమాలలు వేసే నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులు ఆనంద గౌడ్,సిద్ధ గౌడ్,లను పరామర్శించి మనోధైర్యాన్ని తెలిపారు. బస్సు అగ్నిప్రమాదంలో తల్లి,కూతురు సజీవ దాహనం కావడం చాలా బాధాకరమని అన్నారు. వీరి వెంట మెదక్



మండల పార్టీ అధ్యక్షులు అంజ గౌడ్,రైతు బందు మండల మాజీ అధ్యక్షులు కొత్తపల్లి కిష్టయ్య,మాజీ ఎంపిటిసి సిద్దయ్య, మాజీ సర్పంచ్ మాదవి రవీందర్, పాపన్నపేట్ మాజీ సర్పంచ్ గురుమూర్తి గౌడ్, నాయకులు నరేందర్, విట్టల్, తదితరులు ఉన్నారు.

## అసాంఘిక శక్తులను వదిలే ప్రసక్తి లేదు

- మెదక్ అడిషనల్ ఎస్పీ మహేందర్



**రేగోడు, అక్టోబర్27 (జనంసాక్షి):** అసంఘటిత శక్తులని వదిలే ప్రసక్తి లేదని నిజాంబాద్, హైదరాబాద్ ఘటనలతో రౌడీషీటర్లపై నిఘా పెంచామని మెదక్ అడిషనల్ ఎస్పీ మహేందర్ అన్నారు. ఈ సందర్భంగా పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా సోమవారం రేగోడు పోలీస్ స్టేషన్లో అమరులైన పోలీస్ రాములు భార్యకు సన్మానం చేసి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీసులు ప్రాణ త్యాగాలు చేసి శాంతి భద్రతలను కాపాడుతారని అన్నారు.రేగోడు మండలం పోచారం గ్రామానికి చెందిన పోలీస్ రాములు నక్సల్స్ దాడిలో అమరులైనారని గుర్తు చేశారు. అనంతరం సెల్ఫోన్ పోగొట్టుకున్న ముగ్గురు బాధితులకు ఫోన్లు అందజేశారు.మండలంలోని సిందోల్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు అడిషనల్ ఎస్పీ ప్రారంభించారు.ఈయన వెంట డిఎస్పి ప్రసన్నకుమార్ అల్లాదుర్గం సిఐ రేణుక,రేగోడు శంకరంపేట,అల్లాదుర్గం, ఎస్సైలు పోచయ్య,ప్రవీణ్ రెడ్డి, శంకర్ పోలీస్ సిబ్బంది,స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.



## చిలప్ చేడ్ నూతన ఎంపీడీవోగా బి.ప్రవీణ్

**చిలప్ చేడ్,27అక్టోబర్ జనంసాక్షి :** చిలప్ చేడ్ మండల నూతన ఎంపీడీవో గా బాధితులు స్వీకరించిన బానోత్ ప్రవీణ్. ప్రస్తుత విధులు నిర్వహించిన ప్రశాంత్ కుమార్ చేగుంట ఎంపీడీవో గా బదిలీపై వెళ్లడంతో నూతనంగా గ్రూప్1 నుండి ఎంపికై తొలిసారిగా చిలప్ చేడ్ ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన బానోత్ ప్రవీణ్ బాద్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు పరిష్కారించేందుకు కృషి చేస్తానని అందుకు తనతో విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్క అధికారి సహకారం తనకు తోడుండాలని అందరి సహకారంతో మండల ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు కృషి చేసే విధంగా తము సిద్ధంగా ఉన్నామని తమకు ప్రజలు కూడా సహకరించాలని ఆయన అన్నారు.

# జర్నలిస్టుల ఆరోగ్య భద్రత కోసం ఒక కొత్త పాలసినీ తీసుకురావాలి

- కొల్లాపూర్ నియోజక వర్గ అధ్యక్షుడు మాలే.రాజేందర్ గౌడ్

- జర్నలిస్టులకు ఉచితంగా మెడికల్ కిట్స్ పంపిణీ :

**కొల్లాపూర్/నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 27(జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ లో తెలంగాణ యూనియన్ అఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఐజెయూ జర్నలిస్ట్ సంఘం ఆధ్వర్యంలో జర్నలిస్ట్ లకు ఫస్ట్ ఎయిడ్ మెడికల్ కిట్స్ ని కొల్లాపూర్ నియోజకవర్గ అధ్యక్షుడు మాలె.రాజేందర్ గౌడ్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రెసొాజు సురేష్ కుమార్ పాల్గొన్నారు. టియుడబ్ల్యూజే ఐజేయు యూనియన్ ఆధ్వర్యంలో ఈరోజు కొల్లాపూర్ మినిస్టేడియంలో జర్నలిస్టులకు ఉచితంగా మెడికల్ కిట్స్ పంపిణీ కార్యక్రమం చేశారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఐజేయు కొల్లాపూర్ నియోజక వర్గ అధ్యక్షుడు మాలే రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ ఉరుకులు పరుగులు జీవితంలో జర్నలిస్ట్ లు ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వడం లేదని దింతో అనారోగ్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులు సమాజ హితం కోసం నిరంతరం శ్రమిస్తున్నారన్నారు అలాంటి జర్నలిస్టులకు అండగా నిలిచేందు కోసం టియుడబ్ల్యూజే ఐజేయు జర్నలిస్టుల సంఘం పనిచేస్తుందన్నారు. అందుకోసమే కొల్లాపూర్ నియోజకవర్గం లోని జర్నలిస్టులకు ఉచితంగా మెడికల్ కిట్స్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం వారి హక్కుల కోసం నిరంతరం పనిచేస్తూ జర్నలిస్టుల నమ్మకాన్ని అభిమానాన్ని పొందింది అన్నారు. రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్ ఆధ్వర్యంలో టియుడబ్ల్యూజే ఐజేయు జర్నలిస్టుల సంఘం ఉమ్మడి



పాలమూరు జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టుల కోసం ఉచితంగా మెగా హెల్త్ క్యాంపులు నిర్వహించడం జరిగిందని తెలిపారు. జర్నలిస్టులు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఎప్పటికప్పుడు హెల్త్ చెకప్ లు చేయించుకోవాలని డాక్టర్లను సంప్రదించి మెరుగైన వైద్య సేవలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల ఆరోగ్య భద్రత కోసం ఒక కొత్త పాలసీని తీసుకురావాలని డిమాండ్ చేశారు ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా జర్నలిస్టులకు కూడా కార్పొరేట్ హాస్పిటల్లో ఉచితంగా వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పుల్లయ్య ,రాజేష్ గౌడ్ , వెంకటేష్ చారి, చాంద్ పాషా, రాయుడు వెంకటేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.